

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 01 జూలై 2021 సంపుటి : 02 సంచిక :340 పేజీలు : 4 వెల : రూ 3-00

## తెలంగాణతో జలవివాదం..
# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం



అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై ఏపీ కేబినెట్ దృష్టిసారించింది. రాష్ట్ర హక్కులకు సంబంధించి రాజీ పడేదిలేదని స్పష్టం చేస్తూ బుధవారం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా... శ్రీశైలం జల విద్యుత్ ఉత్పత్తి విషయంలోనూ తెలంగాణ వైఖరిని ఏపీ కేబినెట్ తప్పుబట్టింది. తెలంగాణ వ్యవహారాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ విషయంపై ప్రధాని మోదీకి లేఖ రాయాలని నిర్ణయం తీసుకుంది. కాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం బుధవారం భేటీ అయింది.కాగా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఆదేశాలను పట్టించుకోకుండా, ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలను తోసిపుచ్చుతూ తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం విషయంలో యథేచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. జలాశయంలో కనీస డ్రాయింగ్ లెవల్‌కు నీటి మట్టం చేరుకోకపోయినప్పటికీ పూర్తి సామర్థ్యంతో జల విద్యుదుత్పత్తి చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా... ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సమాచార శాఖ మంత్రి పేర్ని కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు.రూ.89 కోట్లతో మొబైల్ వెటర్నరీ అంబులెన్స్‌ల కొనుగోలుకు ఆమోదం వైఎస్ఆర్ బీమా పథకానికి కేబినెట్ ఆమోదం జులై 1,3,4 తేదీల్లో జగనన్న కాలనీల్లో నిర్మాణాలకు శంకుస్థాపన మహోత్సవం ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.ల 80వేల ఆర్థికసాయం మౌలిక వసతుల కల్పనకు రూ.34వేల కోట్లు ఖర్చు ఇళ్లస్థలం పొందిన లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలి.. నగదు వద్దనుకుంటే అమ్మఒడి ద్వారా ల్యాప్‌టాప్ పంపిణీకి ఆమోదం(ఇప్పటికే 35శాతం తల్లులు ల్యాప్‌టాప్‌లు కావాలని ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో.. మూడేళ్ల వారంటీతో ల్యాప్‌టాప్‌లు పంపిణీ) రూ.339 కోట్లతో ఒంగోలు శివారులో ఆంధ్రకేసరి వర్సిటీ ఏర్పాటుకు ఆమోదం విజయనగరం జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలను వర్సిటీగా మార్పు మధ్యతరగతి ప్రజల కోసం జగనన్న టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు నిర్ణయం నగరాలు, పట్టణాలకు దగ్గరలో ఉన్న స్థలాలు సేకరించి.. లాభాపేక్ష లేకుండా మధ్యతరగతి ప్రజలకు కేటాయించాలని నిర్ణయం వ్యవసాయేతర ఆస్తులకు కూడా పట్టాదారు పాస్‌పుస్తకం ఇవ్వాలని నిర్ణయం కాకినాడ సెజ్‌లో 2,180 ఎకరాల భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలని నిర్ణయం పీహెచ్‌సీలకు 539 కొత్త 104 వాహనాల కొనుగోలుకు ఆమోదం 2021-24 ఐటీ పాలసీకి కేబినెట్ ఆమోదం

## ఆర్థిక వ్యవస్థలో ఓ
# మైలురాయి జీఎస్‌టీ : మోదీ



న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) మన దేశ ఆర్థిక వ్యవస్థలో ఓ మైలురాయి వంటిదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జీఎస్‌టీ వల్ల సామాన్యులపై పన్నుల భారం తగ్గిందని, దీనికి అనుగుణంగా నడచుకోవడం సరళతరం అయిందని తెలిపారు. పారదర్శకత, అనుగుణంగా నడచుకోవడం, వసూళ్ళు చెప్పుకోదగ్గ స్థాయిలో పెరిగినట్లు వివరించారు. జీఎస్‌టీ అమలుకు నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా ఆయన బుధవారం ఈ విధానాన్ని ప్రశంసించారు. 17 రకాల స్థానిక పన్నులు, వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), సేవా పన్ను వంటివాటిని తొలగించి, దేశవ్యాప్తంగా జీఎస్‌టీని 2017 జూలై 1న ప్రవేశపెట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం ట్విటర్ వేదికగా వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం మీద 400 వస్తువులు, 80 సేవలపై జీఎస్‌టీ రేట్లు తగ్గాయి. అత్యధిక వస్తువులు, సేవలపై పన్నులను జీఎస్‌టీ అమలుకు పూర్వంనాటి పరిస్థితులతో పోల్చినపుడు ప్రస్తుతం పన్నుల రేట్లు తగ్గాయి. జీఎస్‌టీ అమలుకు పూర్వం పన్నులు 31 శాతం ఉండేవి. తలకు రాసుకునే నూనెలు, టూత్‌పేస్ట్, సబ్బులువంటి రోజూ వాడే వస్తువులపై జీఎస్‌టీ అమలుకు పూర్వం 29.3 శాతం పన్నులు ఉండేవి, జీఎస్‌టీ అమలు తర్వాత వీటిపై పన్నులు 18 శాతానికి తగ్గాయి. అదేవిధంగా వాషింగ్ మిషన్లు, వాక్యూమ్ క్లీనర్లు, టీవీలు వంటి గృహోపకరణాలపై 31.3 శాతం నుంచి 18 శాతానికి పన్నుల భారం తగ్గింది. సినిమా టిక్కెట్లపై పన్నులు జీఎస్‌టీ అమలుకు పూర్వం 35 శాతం నుంచి 110 శాతం వరకు పన్నులు విధించేవారు. జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన తర్వాత సినిమా టిక్కెట్లపై పన్ను 12 శాతానికి తగ్గింది. (టిక్కెట్ ధర రూ.100 వరకు ఉన్నపుడు 12 శాతం జీఎస్‌టీ విధిస్తారు).

## జగన్ ప్రభుత్వంపై దేవినేని ఉమా ఫైర్



విజయవాడ: పోలవరం డ్యామ్ సైట్‌లో జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం రూ. 445 కోట్లేనని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల బాధలను పట్టించుకోని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసితుల సాధక, బాధలు తీర్చిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తీరుపై మండిపడ్డారు.పునరావాసం లేక, ఎక్కడికి వెళ్లాలో తెలియనిస్థితిలో వందలగ్రామాల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని దేవినేని ఉమ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ఇళ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదని, నిర్వాసితులు బిక్కుబిక్కుమంటూ కొండలు, గుట్టలపై నివాసం ఉంటున్నారన్నారు. ప్రభుత్వానికి పోలవరం నిర్వాసితుల కష్టాలు పట్టడంలేదని మండిపడ్డారు. ప్యాకేజీ, నష్టపరిహారం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సీఎం జగన్ అందరికీ ఇళ్లు నిర్మిస్తామని చెప్పి మూడోయేడు కూడా ముంచారని దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బ్రెజిల్‌కు కోవాగ్జిన్ సరఫరా చేయలేదు : భారత్ బయోటెక్

హైదరాబాద్: బ్రెజిల్‌లో కోవాగ్జిన్ స్కామ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. అధిక ధరకు కోవాగ్జిన్ కొనుగోలు చేసినట్లు వస్తున్న వార్తలతో ఆ దేశాధ్యక్షుడు జెయిర్ బొల్సనారో చిక్కుల్లో పడ్డారు. ఈ నేపథ్యంలో ఇవాళ హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ సంస్థ ఓ ప్రకటన చేసింది. బ్రెజిల్ నుంచి కోవాగ్జిన్ టీకాల కోసం ఎటువంటి అడ్వాన్స్ పేమెంట్ తీసుకోలేదని, అంతే కాదు ఆదేశానికి కోవిడ్ టీకాలను కూడా సరఫరా చేయలేదని భారత్ బయోటెక్ సంస్థ పేర్కొన్నది. బ్రెజిల్‌తో కోవాగ్జిన్



ప్రొక్యూర్మెంట్‌లో జరిగిన ఒప్పందాన్ని భారత్ బయోటెక్ సంస్థ వివరించింది. 8 నెలల పాటు సాగిన ఒప్పంద ప్రక్రియ విధానంలో అన్ని షరతులను పాటించినట్లు చెప్పింది. జూన్ 29వ తేదీ వరకు కూడా తమకు ఎటువంటి పేమెంట్ అందలేదని భారత్ బయోటెక్ సంస్థ పేర్కొన్నది. విదేశాలకు కోవాగ్జిన్ సరఫరా విషయంలో దాని ధరను డోసుకు 15 నుంచి 20 డాలర్లుగా నిర్ధారించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. బ్రెజిల్‌కు కూడా డోసుకు 15 డాలర్ల చొప్పున అమ్మేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు భారత్ బయోటెక్ సంస్థ తెలిపింది.కోవాగ్జిన్ టీకాలను కొనుగోలు చేసేందుకు ఫిబ్రవరిలో బ్రెజిల్ ఆరోగ్యశాఖ ఒప్పందం కుదుర్చుకున్నది. ఆ దేశంలో కోవాగ్జిన్ టీకాలను ప్రెసికా మెడికోమెంటస్ ఫార్మసీ సంస్థ సరఫరా చేయనున్నది. తొలుత రెండు కోట్ల కోవాగ్జిన్ డోసులకు ఆర్డర్ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఒక్క డోసు టీకా కూడా చేరలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ కమిటీ చేపట్టిన దర్యాప్తులో ఆరోగ్యశాఖ తీరును తప్పుపట్టారు. దీంతో కోవాగ్జిన్ కోసం భారత్ బయోటెక్‌తో లింకు పెట్టుకున్న ప్రెసికా సంస్థ డీల్‌ను రద్దు చేయాలని పార్లమెంటరీ కమిటీ భావిస్తున్నది. కోవాగ్జిన్‌కు చెందిన టీకా పరీక్షలు పూర్తి కాకముందే, అధిక ధరలకు ఆ టీకా కోసం ఒప్పందం కుదిరినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆ డీల్‌ను రద్దు చేయాలని బ్రెజిల్ పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. కోవాగ్జిన్ స్కామ్‌లో తనకు ఎటువంటి పాత్ర లేదని బొల్సనారో చెప్పారు.

## 'విశాఖకు పరిపాలన రాజధాని రావడాన్ని ఎవరూ ఆపలేరు



విశాఖపట్నం: దిశ యాప్ మహిళల రక్షణకు వజ్రాయుధం వంటిదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. దిశ యాప్‌పై సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. విశాఖకు పరిపాలన రాజధాని రావడాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 98 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన దిశలో కార్పొరేషన్ పనిచేస్తోందని ఎంపీ పేర్కొన్నారు.అదే విధంగా సంచయితపై అశోక్‌గజపతిరాజు చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు. విలువైన భూములను అశోక్‌గజపతిరాజు స్వాహా చేశారని విమర్శించారు. రికార్డులు తారుమారు చేశారని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. విచారణ నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## జీఎస్‌టీతో పన్ను రేట్లు తగ్గాయి : కేంద్రం

న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వల్ల పన్ను రేట్లు తగ్గాయని, ఇది పన్ను చెల్లింపుదారులకు ప్రోత్సాహకరంగా ఉందని కేంద్ర ప్రభుత్వం బుధవారం తెలిపింది. పన్ను చెల్లింపుదారులు జీఎస్‌టీ నిబంధనలను పాటించడం సరళమైందని పేర్కొంది. జీఎస్‌టీ విధానాన్ని ప్రవేశపెట్టి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ట్విటర్ వేదికగా ఈ వివరాలను బుధవారం వెల్లడించింది. 17 రకాల స్థానిక పన్నులను రద్దు చేసి జీఎస్‌టీని 2017 జూలై 1న దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఎక్సయిజ్ డ్యూటీ, సర్వీస్ ట్యాక్స్, వ్యాట్ వంటి పన్నులను తొలగించి ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. పన్ను చెల్లింపుదారులంతా పాటించేందుకు అనువుగా జీఎస్‌టీ విధానం ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. కోవిడ్-19 మహమ్మారి దృష్ట్యా వ్యాపార వర్గాలకు లబ్ధి చేకూర్చే అనేక వివరణలను జీఎస్‌టీ కౌన్సిల్ సిఫారసు చేసినట్లు తెలిపింది. జీఎస్‌టీ విధానంలో వార్షిక టర్నోవరు రూ.40 లక్షల వరకు ఉన్న వ్యాపారాలను పన్ను పరిధి నుంచి మినహాయించినట్లు తెలిపింది. వార్షిక టర్నోవరు రూ.1.5 కోట్ల వరకు ఉన్న వ్యాపార సంస్థలు కాంపోజిషన్ స్కీమ్‌ను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించినట్లు, దీనిని ఎంపిక చేసుకున్నవారు కేవలం 1 శాతం పన్ను మాత్రమే



చెల్లించేందుకు వీలు కల్పించినట్లు తెలిపింది. రూ.20 లక్షల వరకు వార్షిక టర్నోవరుగల సేవ, వ్యాపార సంస్థలకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు వెల్లడించింది. సంవత్సరానికి రూ.50 లక్షల వరకు టర్నోవరు కలిగిన సర్వీస్ ప్రొవైడర్ కాంపోజిషన్ స్కీమ్‌ను ఎంచుకుని, కేవలం 6 శాతం పన్ను మాత్రమే చెల్లించవచ్చునని పేర్కొంది.

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సజ్జల ఆధ్వర్యంలోని బృందం



పోలవరం రూరల్: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలోని 10 మంది సభ్యుల బృందం బుధవారం పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను 2005లో దివంగత ముఖ్యమంత్రి డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని, అన్ని ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉండాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్ ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. అయితే, వైఎస్ అకాల మరణంతో ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయని, తిరిగి ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పనులు వేగవంతమయ్యాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే పోలవరం కేంద్ర ప్రాజెక్ట్‌గా ఆమోదించబడిందని, బాబు హయాంలో పనులు వేగంగా జరిగి ఉంటే 2018లోనే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యేదని, కమీషన్ల కోసం చంద్రబాబు కక్కుర్తి పడటంతో పోలవరం ఆలస్యమైంది వెల్లడించారు. పోలవరం నిర్మాణాన్ని సీఎం జగన్ తన కర్తవ్యంగా భావించారని, అందుకే కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో సైతం పనులు ఆగకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కోవిడ్ కష్టకాలంలోనూ సీఎం జగన్ ప్రత్యేక పర్యవేక్షనలో తొలిసారి స్పిల్ వే నుంచి నీటిని విడుదల చేసామని, అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అవుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కేవలం కాపర్ డ్యామ్ కట్టి చంద్రబాబు చేసిన నిర్వాకం వల్ల డయాఫ్రమ్ వాల్ దెబ్బతినిందని ప్రస్తావించారు.

## శశికళపై ఎఫ్‌ఐఆర్ నమోదు

చెన్నై: వీకే శశికళపై తమిళనాడులో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. అన్నాడీఎంకే పార్టీకి చెందిన నేత సీ వీ షణ్ముగం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆ కేసు బుక్ చేశారు. శశికళ గురించి వ్యతిరేకంగా మాట్లాడిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని షణ్ముగం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో తమిళనాడు న్యాయశాఖ మంత్రిగా చేసిన షణ్ముగం చేశారు. మీడియా ద్వారా శశికళపై కొన్ని కామెంట్స్ చేశానని, అయితే దానికి ఆమె బదులు ఇవ్వలేదని, కానీ తన గుండాల చేత బెదిరిస్తోందని షణ్ముగం తన ఫిర్యాదులో చెప్పారు. ఈ నేపథ్యంలో శశికళపై ఐపీసీలోని 506(1), 507, 109 సెక్షన్లతో పాటు ఐటీ యాక్ట్‌లోని 67 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు.

## పీవీ సింధుకి రూ.5 లక్షల చెక్ అందజేసిన జగన్

అమరావతి: అకాడమీ ఏర్పాటుకు రెండెకరాల భూమి కేటాయించినందుకు సీఎం జగన్‌కు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ధన్యవాదాలు తెలిపారు. జులై 23 నుంచి ఆగష్టు 8 వరకు జపాన్ టోక్యో నగరంలో జరిగే ఒలింపిక్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి భారతదేశం తరపున పాల్గొనబోతున్న ఒలింపియన్స్ పీవీ సింధు, ఆర్.సాత్విక్ సాయిరాజ్, రజనీలకు జగన్ విషెస్ తెలిపారు. ఒక్కొక్కరికీ రూ. 5లక్షల చెక్‌ను అందజేశారు. విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల భూమికి సంబంధించిన జీవోను సింధుకి అందజే శారు. రజనీ (ఉమెన్స్ హాకీ ప్లేయర్), బెంగళూరులో శిక్షణలో ఉన్న కారణంగా ఆమె కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 01 జూలై 2021

## సగటున భారతీయుడిపై లక్ష రూపాయిల అప్పు

కాంగ్రెసు హయాంలో కష్టాల్లో కూరుకుపోయిన దేశాన్ని గట్టెక్కించేందుకే ప్రతి క్షణం ప్రయత్నిస్తున్నామంటుంది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. కానీ ఆచరణకు, అది చెప్పే మాటలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. నిరుద్యోగం, పేదరికం ఎన్నడూ లేనంతగా గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. అందులో మా తప్పు లేదు. అంతర్జాతీయ పరిణామాలు, కరోనా వంటి విపత్తులు కారణమని తప్పించుకోవచ్చు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని జాతీయ ప్రభుత్వం పదే పదే చెబుతుంది. కానీ తాజాగా విడుదల చేసిన గణాంకాలు చూస్తే సామాన్యుడి గుండె గుభేల్ మనక తప్పదు. కేంద్ర ప్రభుత్వం అప్పు 116 లక్షల కోట్ల రూపాయల కు చేరుకుంది. అంటే జాతీయోత్పత్తిలో సగానికి పైగానే కేంద్రం రుణాలు చెల్లించాల్సి ఉందన్నమాట. 134 కోట్ల జనాభాకు 116 లక్షల కోట్ల అప్పు అంటే 18 సంవత్సరాల లోపు పిల్లలను తీసేస్తే ప్రతి మనిషి సగటున లక్ష రూపాయలు అప్పులో ఉన్నట్లే లెక్క. రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అప్పులు వీటికి అదనం. ఆంధ్రప్రదేశ్ రుణం దాదాపు నాలుగు లక్షల కోట్ల కు చేరుకుంది. అంటే మరో లక్ష రూపాయలు ప్రతి మనిషి పైన పడుతుంది. ప్రజా ప్రభుత్వాల రుణాలంటే ప్రజా రుణాలకిందే లెక్క. అంటే మనకు తెలియకుండానే ఒక్కో వ్యక్తి సగటున రానున్న 25 సంవత్సరాల్లో రెండు లక్షల రూపాయలు వడ్డీ తో కలిపి చెల్లించాలన్నమాట. ఆమేరకు పన్నులు , ఇతర రూపాల్లో భారం తప్పదు. అందులోనూ ఇకపై ప్రభుత్వాలు అప్పులు కొత్తగా చేయకుండా ఉంటేనే సుమా.రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నాయని కేంద్రం ఆరోపిస్తోంది. అధికారమే పరమావధిగా వ్యవహరించే పార్టీలు అనుచితమైన పథకాలను ప్రవేశపెడుతున్నాయి. ఫలితంగా రాష్ట్రాలు రుణ సంక్షోభంలో కూరుకుపోతున్న మాట వాస్తవం. కానీ తాను ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా రాష్ట్రాలకు సుద్దులు చెప్పే నైతిక అర్హత కేంద్రానికి ఎలా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గడచిన ఆరు నెలల్లోనే 6.5 లక్షల కోట్ల రూపాయలను కేంద్రం కొత్తగా అప్పులు తెచ్చింది. అలాగని ఖజానా వట్టి పోవడం లేదు. పన్నుల వసూళ్లు బాగానే ఉన్నాయి. అయినా కేంద్రం ఖర్చులకు పొంతన ఉండటం లేదు. కనీసం రాష్ట్రాలను నియంత్రించడానికి ఎఫ్ ఆర్ బీఎం వంటి చట్టాలు ఉన్నాయి. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 3 శాతం మేరకే ఏటా కొత్త రుణాలు చేసేందుకు వీలుంటుంది. కానీ కేంద్రానికి ఈ విషయంలో ఎటువంటి నియంత్రణలు లేవు. ఆ వెసులుబాటును వినియోగించుకుంటూ కేంద్రం తన వ్యయాన్ని పెంచుకుంటూ పోతోంది. ఇందులో మౌలిక వసతుల కల్పనకు వినియోగించే పెట్టుబడి వ్యయం నామమాత్రంగానే ఉంటోంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలే మెరుగ్గా కనిపిస్తున్నాయిరాష్ట్రాల నిస్సహాయతను ఒక రకంగా కేంద్రం ఎగతాళి చేస్తోంది. దీర్ఘకాలిక ఆలోచన లోపించిన ప్రాంతీయ నాయకులు అప్పుల కోసం కేంద్రం వైపు దీనంగా చూస్తున్నారు. తాజా రుణాలు చేసుకోవడానికి ఎఫ్ఆర్బీఎం పరిమితులను సడలించాలంటూ నిరంతరం వేడుకుంటున్నారు. దీనిని సాకుగా చేసుకుంటూ సంస్కరణల చట్రంలోకి రాష్ట్ర ప్రభుత్వాలను లాగేస్తోంది. విద్యుత్ సంస్కరణలు, మునిసిపాలిటీలు, పంచాయతీల్లో పన్నుల సంస్కరణలు వంటి వాటిని ముందుకు తెస్తోంది. వీటి అంతిమ లక్ష్యం హేతుబద్ధత పేరుతో పన్నులు పెంచడమే. అప్పు తీసుకునే అవకాశం కల్పించినందుకు గాను ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ మూల్యం చెల్లించేలా సంస్కరణలను అమలు చేస్తోంది. కేంద్రం సూచిస్తున్న ఒకే దేశం ఒకే రేషన్ కార్డు, వ్యాపార సరళీకరణ వంటి అంశాలలో పెద్దగా ప్రజలకు నష్టం లేదు. కానీ విద్యుత్, స్థానిక సంస్థల పన్నుల సంస్కరణ మాత్రం గుదిబండగా మారబోతున్నాయి. ఇప్పటికే నిండా మునిగిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అన్నిటికీ తల ఊపుతున్నాయి. తాజాగా ప్రదాని నరేంద్రమోడీ రాష్ట్రాలు తమ సంస్కరణలు అంగీకరించడం ద్వారా లక్ష కోట్ల పైచిలుకు సమకూర్చుకున్నారంటూ చాలా ఘనంగా ప్రకటించారు. అదేమీ కేంద్రం ఇచ్చిన గ్రాంటు కాదు. ప్రభుత్వాలు తెచ్చుకున్న అప్పు. ఇందులో కేంద్ర ప్రభుత్వ ఘనత ఏముందో ఎవరికీ అర్థం కాదు.రుణాల విషయంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు పెద్దగా తేడా లేదు. జాతీయ స్థాయిలో పార్టీ అజెండా అమలు కోసం, శాశ్వత అధికారం కోసం కేంద్రం లోని పెద్దలు ఇబ్బడిముబ్బడిగా ఖర్చులు చేస్తున్నారు. రాష్ట్రాల్లోనూ అదే తంతు రిపీట్ అవుతోంది. పారిశ్రామికీకరణ, ఉపాధి కల్పన వైపు కేంద్రం, రాష్ట్రాలు దృష్టి పెట్టడం లేదు. స్టాక్ మార్కెట్లలోకి వచ్చే పెట్టుబడులను చూసి అంతా బాగుందనుకునే పరిస్థితిని కల్పిస్తున్నారు. వాస్తవానికి దేశంలో స్టాక్ మార్కెట్లు, హెచ్చుతగ్గులు, లాభనష్టాలతో రెండు శాతం ప్రజలకు కూడా సంబంధం ఉండదు. అమెరికా వంటి దేశాల్లో వడ్డీ రేట్లు బాగుంటే ఆ నిధులు ఎప్పుడైనా ఎగిరిపోతాయి. అందువల్ల దేశాన్ని స్వయంసమృద్ధం చేసే దిశలో ప్రభుత్వాలు వ్యయాన్ని మళ్లించాలి. కరోనా వంటి ప్రపంచ విపత్తులతో ఇతర దేశాలు చాలా గుణపాఠాలు నేర్చుకున్నాయి. దేశీయంగా పెట్టుబడులు పెంచుకుని స్థిరత్వం సాధించాలనే ప్రయత్నాల్లో పడ్డాయి. ప్రవాసులకు ఉద్యోగాలు కూడా క్రమేపీ తగ్గుముఖం పట్టవచ్చు. ఇంకా మనం విదేశాలపైనే ఆధారపడితే భవిష్యత్ తరాలు ఇబ్బందుల పాలు కాక తప్పదు. ఈ బాధ్యతను తీసుకోవాల్సిన కర్తవ్యం మాత్రం కేంద్రంపైనే ఉంది.

## ముద్రగడ వాయిస్ మారుతోందా



కాకినాడ, జూన్ 30, (న్యూస్ పల్స్)కాపు రిజర్వేషన్ ఉద్యమ సారధి, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం రూటే సపరేట్. ఏ పని చేసినా పతాక శీర్షికలకు చేరడం ముద్రగడకు కొత్తకాదు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అప్పుడప్పుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి లేఖల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వడం తప్ప ఆయన కాపు రిజర్వేషన్ ల పోరాటం పక్కన పెట్టేశారు. ఇది తన చేతుల్లో లేదని ఎన్నికలకు ముందే జగ్గంపేట ? ప్రత్తిపాడు నియోజకవర్గాల మీదుగా జగన్ పాదయాత్రలో స్పష్టంగా చెప్పేశారు. ముద్రగడ పద్మనాభం ఇలాకాలోనే జగన్ ఇలా కుండబద్ధలు కొట్టేలా నిజం చెప్పేయడం, అయినా కానీ కాపు నేతలు పలువురు వైసిపి నుంచి గెలుపొందడం, ఒక్క రాజోలు ఎస్సి నియోజకవర్గం మినహా జనసేన ఘోరపరాజయం, ఇక భీమవరంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరింత ఘోరంగా ఓడి పోవడం వంటి పరిణామాలను విశ్లేషించుకున్న ముద్రగడ పద్మనాభం తన ఉద్యమాన్ని సైతం పక్కన పెట్టేశారని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.రాజకీయంగా చేయాలిసిన పదవులు కూడా ముద్రగడ పద్మనాభంకు ఏమి లేవు. గతంలో ఆయన అనుభవించిన భోగాలకు మించి కూడా ఇప్పుడు పదవులు ఏమి రెడీ గా లేవు. ఇలాంటి నేపథ్యంలో సోషల్ మీడియా లో ముద్రగడపై టిడిపి, జనసేన అనుకూలురు పెద్ద ఎత్తున విమర్శలు మొదలు పెట్టడంతో ముద్రగడ పద్మనాభం కు ఆగ్రహం తెప్పించింది. తాను కాపు ఉద్యమం నుంచి తప్పుకుంటారని సంచలన ప్రకటన చేశారు ఆ మధ్యన. ఆ తరువాత కూడా ఆయన క్రియాశీల రాజకీయాలకు కాపు ఉద్యమానికి పూర్తిగా దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తొలిసారి మాత్రం జగన్ సర్కార్ తీరును తప్పుపడుతూ లేఖ విడుదల చేయడం చర్చనీయం అయ్యింది.అశోక్ గజపతి రాజు పై విజయసాయి వ్యవహారశైలి ని తీవ్రంగా దుయ్యబట్టారు ముద్రగడ పద్మనాభం. గజపతుల త్యాగాలను మరచి రాజకీయ ప్రయోజనాలకోసం వారిని తక్కువ చేస్తే చిక్కుల్లో పడతారు జాగర్త అంటూ ఘాటుగానే చురకలు అంటించారు ముద్రగడ. చంద్రబాబు సర్కార్ పై ఒంటికాలిపై లేవడమే కాదు టిడిపి ప్రభుత్వం వెర్సస్ ముద్రగడ ల నడుమ వార్ ఉప్పునిప్పుల్లాగే సాగింది. అయితే జగన్ సర్కార్ పై సాఫ్ట్ కార్నర్ లో ఉన్న పద్మనాభం ఇప్పుడు గొంతు మార్చడం దేనికి సంకేతం అన్నది హాట్ టాపిక్ అవుతుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఏదైతే అశోక్ గజపతి రాజు ఆయన కుటుంబం పై చేశారో ఇంచుమించు అదే భావనతో ఆయన లేఖ విడుదల చేయడం కూడా రాజకీయ విశ్లేషకులను ఆలోచింప చేస్తుంది.ముద్రగడ పద్మనాభం బిజెపి కి దగ్గరయ్యే పనిలో ఉన్నారా ? కాపు రిజర్వేషన్ లు సాధించాలంటే కేంద్రం తోనే సాధ్యం అవుతుందని ఆ పార్టీలో చేరాలంటే ఇలాంటి షరతులు ఏమైనా పెట్టి ఎదురు చూస్తున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ముద్రగడను బిజెపి లోకి రప్పించేందుకు జాతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకు పలు దఫాలు చర్చలు జరిపినా ఆయన ససేమిరా అనే చెప్పేశారు. వ్యక్తిగత కారణాలతో కుటుంబంతోనే ఎక్కువ సమయం గడుపుతున్న పద్మనాభం రాజకీయం ఆయనతోనే ముగుస్తోందా వారసత్వంతో తిరిగి చిగురిస్తుందా అన్నది కూడా స్పష్టం కావడం లేదు. అయినప్పటికి తూర్పుగోదావరి జిల్లాలోనే కాదు ఎపి లో కాపు ఓటర్లను గట్టిగా ప్రభావితం చేసే సత్తా ఉన్న నేత ఇలా అజ్ఞాతవాసిగా ఎంతకాలం ఉంటారన్నది అంతు చిక్కని విధంగానే ఉండటం విశేషం.

## జీ హుజూర్ అంటున్న అధికారులు

గుంటూరు, జూన్ 30, (న్యూస్ పల్స్)ప్రభుత్వాలు అయిదేళ్ళకు ఓ మారు మారుతూంటాయి. దాంతో పాటే ఆయా ప్రభుత్వ ప్రాధాన్యతలు మారుతాయి. అయితే పనిచేసే అధికారులు మాత్రం కనీసం మూడున్నర దశాబ్దాల పాటు అక్కడే పనిచేస్తారు. వారికి నియమాలు, నిబంధనలు అన్నీ తెలుసు. ఏ పని చట్టబద్దం, మరి ఏది కాదు అన్నది అధికారులే ప్రజా ప్రతినిధులకు సలహా ఇచ్చి దారి చూపాలి. కానీ చాలా మంది అధికారులు రాజకీయ చొక్కాలు వేసుకుంటూ భజన చేస్తూ దానిలోనే తరించేస్తున్నారు. దాంతో ఫలనా అధికారి ఆ పార్టీ సానుభూతిపరుడు అన్న పేరు వచ్చేస్తోంది. ఈ కారణంగానే ప్రభుత్వాలు మారినపుడల్లా తమకు అనుకూలమైన అధికార్లను ఎంపిక చేసుకోవడం జరుగుతోంది. ఇది ఎంతవరూ దారితీస్తోందంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ఒక టీమ్ గా ప్రజల మంచి కోసం పనిచేయాల్సిన చోట ఇష్టారాజ్యంగా పెత్తనం చేయడానికే ప్రాధ్యావ్యత ఇస్తున్నారు.ఇక పాలనాపరంగా జరిగే తప్పులకు ప్రజా ప్రతినిధుల కంటే అధికారులే ఎక్కువ బాధ్యత తీసుకోవాల్సివుంటుంది. గైడ్ లైన్స్ పక్కా క్లారిటీగా ఉన్నా సరే అధికారులు మంత్రులు, ముఖ్యమంత్రుల మెప్పు కోసం వాటిని పక్కన పెట్టేసి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చేస్తూ ఉంటారు. ఆ తరువాత పర్యవసానాలకు తమకు బాధ్యత లేదన్నట్లుగా వ్యవహరిస్తారు. దీని వల్ల ప్రజలకే ఎంతో నష్టం జరుగుతోంది. దేశంలో చట్టాలు సక్రమంగా అమలు చేయాలంటే అధికారులే గట్టి పట్టుదలగా ఉండాలి. రాజకీయ వత్తిళ్ళు ఎన్ని ఉన్నా కూడని పని అయినపుడు ససేమిరా అనాల్సిందే. అలా చేయకపోవడం వల్లనే గతంలోనూ ఇప్పుడు కూడా అధికారులు పాపాల భారాన్ని మోయాల్సివస్తోంది.ప్రజా వేదిక అక్రమ ప్రదేశం లో కట్టిన కట్టడం అన్నది అందరికీ తెలిసిందే. మరి పర్యావరణ చట్టం గురించి ఐఏఎస్ అధికారులకు తెలియదు అనుకోగలమా. వారిని అన్ని విషయాలు తెలిసినా నాడు క్రిష్ణా నది కరకట్ట మీద అక్రమ కట్టడాలకు ఎందుకు అనుమతించారు, ఇపుడు జగన్ సర్కార్ రాగానే అది అక్రమమేనంటూ ఎందుకు కూలగొట్టారు. అప్పుడు ఇప్పుడు ఉన్నది అధికారులే. ఆనాడే నిజం చెప్పి అక్కడ నిర్మాణాలు నిలుపు చేయిస్తే ఇప్పుడు

ఈ కూలగొట్టడం ప్రజా ధనం వృధా కావడం అన్నది తప్పుతుంది కదా. ఇక అధికారులు తమకు నచ్చని పని రాజకీయ నాయకులు చేయించినపుడు అది కచ్చితంగా నోట్ చేసి తీరాలి. తమ డిసెంట్ ని వెల్లడించాలి. దాని వల్ల భవిష్యత్తులో ఎటువంటి విచారణ జరిగినా అధికారులకు ఆ పాపం అంటకుండా ఉంటుంది. కానీ జరుగుతునందేమింటే పార్టీ కార్యకర్తల కంటే కూడా అధికారులే ప్రభుత్వాధినేతలకు సన్నిహితమైపోతున్నారు. వారికే చక్క భజన చేస్తున్నారు. దీనివల్లనే ఇలాంటి తప్పుడు పనులు జరుగుతున్నాయి. ప్రజావేదిక కూల్చడంపై సోషల్ మీడియాలో అసలు దోషులు అధికారులేనని తీర్పు చెబుతోందంటే అధికారులు తమ పనితీరును ఎంతలా మార్చుకోవాలో సూచిస్తోంది.

## సంచయితకు నామినేటెడ్ పదవి



విజయనగరం, జూన్ 30, (న్యూస్ పల్స్)మాన్సాస్ ట్రస్ట్ తమ చేతి నుంచి చేజారిందని తెగ ఫీల్ అవుతున్న వైసీపీ ట్రస్ట్ చైర్మన్ అశోక్ గజపతిరాజు మీద ప్రతి రోజూ విమర్శలు చేస్తూనే ఉంది. ఆయనకు ఆ పదవి అలంకరారమైతే తమకు బాధ్యత అంటున్నారు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. ఇక కనీసం ట్రస్ట్ వ్యవహారాలను పట్టించుకోకుండా అశోక్ వదిలేయడం వల్ల కోట్లలో నష్టం వాటిల్లింది అని కూడా ఆరోపిస్తున్నారు. అశోక్ హయంలో ట్రస్ట్ లో జరిగిన అవకతవకల మీద పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశిస్తామని కూడా అంటున్నారు.ఇదిలా ఉంటే మాన్సాస్ ట్రస్ట్ బైలాస్ ప్రకారం చూస్తే అశోక్ ని చైర్మన్ పదవి నుంచి ఎవరూ కదిలించలేరు. అది హై కోర్టు తీర్పుతో రుజువు అయింది. అయినా కూడా రాజ్యాంగానికి లోబడే ఏ బైలాస్ అయినా ఉండాలని విజయసాయిరెడ్డి అంటున్నారు. ఈ విషయంలో తమకు న్యాయం జరుగుతుందని ఆయన అంటున్నా మళ్ళీ కోర్టు తలుపు తట్టినా కూడా తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్న నమ్మకం అయితే వైసీపీ పెద్దలకు లేదుట. దాంతో మాన్సాస్ ట్రస్ట్ మీద దర్యాప్తు అంటూనే మరో వైపు సంచయితను అశోక్ మీద గురి చూసి వదలాలని వైసీపీ నిర్ణయించిందని అంటున్నారు.రాష్ట్రంలో చాలా నామినేటెడ్ పదవులు ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి వైసీపీ రెడీగా ఉంది. అదే సమయంలో సంచయితకు కూడా కీలకమైన పదవిని ఇవ్వాలని వైసీపీ డిసైడ్ అయిందట. ఆమెకు ఇపుడు ఏ పదవీ లేకపోవడం వల్ల బాబాయ్ అశోక్ మీద ధాటీగా విమర్శలు చేయలేకపోతున్నారుట. దాంతో ఆమెను ఉన్నత పదవిలో కూర్చోబెట్టి అశోక్ మీద విమర్శలు చేయిస్తే జనాలకు బాగా ఎక్కుతాయని, తద్వారా పూసపాటి ఫ్యామిలీలో ఏర్పడిన ముసలం తమకు పొలిటికల్ గా అనుకూలం అవుతుందని వైసీపీ ఎత్తులు వేస్తోందిట.బీజేపీని పూర్తిగా వదిలేసిన సంచయితకు ఇపుడు అర్జంటుగా ఒక పదవి కావాలి. అలాగే వైసీపీకి కూడా పూసపాటి వారసుల అండ కావాలి. దాంతో సంచయితకు పదవి ఇవ్వాలని వైసీపీలో ఒక కీలక నిర్ణయం జరిగింది అంటున్నారు. ఆమెను పూర్తి స్థాయిలో వైసీపీ నేతగా మార్చి తమ ట్రంప్ కార్డుగా వాడుకోవాలని చూస్తున్నారుట. మొత్తానికి అశోక్ మీద ప్రతీ రోజూ విమర్శలు చేసస్తా ఆయాసపడుతున్న విజయసాయిరెడ్డికి తోడుగా తొందరలోనే సంచయిత ఉన్నత పదవితో రంగంలోకి దిగుతారు అంటున్నారు. చూడాలి మరి ఈ రాజుల కోటలో కత్తుల యుద్ధం ఎంతకాలం సాగుతుందో.

## రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను అరికట్టాలి...సిపిఎం

తుగ్గలి జూన్ 30, (న్యూస్ పల్స్ రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలను వెంటనే అరికట్టాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక సచివాలయం వద్ద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై నిరసనను వ్యక్తం చేశారు.నిత్యావసర ధరలను రోజురోజుకు పెంచడం ద్వారా చిన్న మరియు మధ్య తరగతి కుటుంబాలు,చిరు వ్యాపారస్తులు,చిరుద్యోగులు ,రైతులు మరియు కార్మికులు జీవించలేని పరిస్థితి ఏర్పడిందని వారు తెలియజేశారు.ప్రజలపై ఆస్తి పన్ను,ఇంటి పన్ను మరియు చెత్త పన్ను అంటే రకరకాల పన్నులు వేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని వారు తెలియజేశారు. పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించి, నిత్యవసర ధరలను కూడా అదుపు చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్రం రైతులకు నష్టం చేసే చట్టాలను విరమించుకుని,చిరు ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం ఇచ్చి,ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పన్నులను రద్దు చేసి, వ్యవసాయ కార్మికులను ఉపాధి పథకంలో విలీనం చేసి,రెండు వందల పనిదినాలను పెంచి, రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తుగ్గలి గ్రామ సచివాలయం నందు ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ పులిశేఖర్ కు సిపిఎం అనుబంధ రైతు సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీరాములు,రంగరాజు, రంగస్వామి,కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి కేంద్రం పదవుల ఆఫర్

న్యూఢిల్లీ, జూన్ 30, (న్యూస్ పల్స్)ఏపీలో వైసీపీ అధికారంలో ఉంది. కానీ కేంద్రంలో ప్రతిపక్షంగా కాకుండా మిత్రపక్షంగానూ లేకుండా త్రిశంకు స్వర్గంలో ఉంది. మోడీ సర్కార్ కూడా అటు స్నేహం చేయకుండా ఇటు వైరం పెంచకుండా నెట్టుకువస్తోంది. మొత్తానికి ఇదొక అర్ధం కాని బంధం గా ఉంది. ఈ నేపథ్యంలో నేరుగా మోడీ సర్కార్ లో చేరాలని జగన్ కి పిలుపులు వస్తున్నాయట. దీని మీద వైసీపీ అధినాయకత్వానికి బంపర్ ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నారుట.కోరి మరీ పదవులు ఇస్తామంటే తీసుకొవడానికి ఏంటి అభ్యంతరం అని బీజేపీ పెద్దలు అడుగుతున్నారు. రెండేళ్ళుగా ఏపీలో కేంద్రం తరపున ఒక్క మంత్రీ లేరు. దాని వల్ల జరగాల్సిన అభివృద్ధి ఆగింది అని కూడా నచ్చచెబుతున్నారుట. ఎన్నికల వరకే రాజకీయాలు, ఇపుడు అభివృద్ధి ముఖ్యమని కూడా సూచిస్తున్నారుట. మరి ఇవన్నీ జగన్ చెవిన బాగానే పడుతున్నాయట. మొత్తానికి కేంద్రం పదవులతో వైసీపీని పడగొడుతుంది అంటున్నారు.వైసీపీకి మూడు పదవులు ఖాయమని తెలుస్తోంది. త్వరలో కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరిగితే వైసీపీకి ఇచ్చే పదవుల సంఖ్య కూడా బీజేపీ పెద్దలు వైసీపీ అధినాయకత్వం చెవిన వేశారుట. అంటే వారు ఆఫర్ చేసినవి పదవులే మూడు అయితే వైసీపీ రాయబేరాలు సాగిస్తే ఇంకా ఒకటో రెండో పదవులు దక్కడం ఖాయమని అంటున్నారు. ఇప్పటిదాకా ఏపీకి సంబంధించి ఏ పెద్ద సాయం కేంద్రం చేయలేదు. ఇపుడు మంత్రివర్గంలోనే చేరమంటోంది. దాంతో నిధులు తామే సొంతంగా రాష్ట్రానికి తెచ్చుకునే వీలు ఉంటుంది కదా అని సీరియస్ గానే వైసీపీ అధినాయకత్వం పరిశీలిస్తోందిట.అనూహ్య పరిణామాల నేపథ్యంలో వైసీపీ కేంద్ర మంత్రి వర్గంలో చేరుతుంది అంటున్నారు. దాంతో ముగ్గురుకి కీలకమైన శాఖలతో కేంద్ర పదవులు దక్కుతాయని అంటున్నారు. వీటి నుంచి ఒకటి విజయసాయిరెడ్డికి ఇస్తారని, మిగిలిన రెండు పదవులను బీసీ, ఎస్సీలకు కేటాయిస్తారని అంటున్నారు. బీసీ ఎంపీలలో రాజమండ్రీ ఎంపీ మార్గాని భరత్ ముందంజలో ఉన్నారని అంటున్నారు. ఇక ఎస్సీ కోటాలో అయితే తిరుపతి నుంచి గెలిచిన డాక్టర్ ఆదిమూర్తికి ఇస్తారని కూడా చెబుతున్నారు. మొత్తానికి మూడు పదవులు మూడు ప్రాంతాలు, మూడు సామాజిక వర్గాలు అన్న లెక్కలు అయితే వైసీపీలో వేసుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## ఆధార్ యాప్ తో లాక్....




నెల్లూరు, జూన్ 30 (న్యూస్ పల్స్)ప్రతి పనికి ఆధార్ తప్పనిసరి.. ప్రభుత్వ పథకాలైనా.. ప్రైవేటు పనులైనా ఆ కార్డు లేకుంటే పని జరగదు. ఈ క్రమంలో అదే స్థాయిలో సమాచార చోరీ, వ్యక్తిగత వివరాల భద్రతకు అవరోధంగా మారింది. సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్న తరుణంలో డిజిటల్ ప్రపంచంలో ఎక్కడి నుంచైనా చోరీలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గోప్యతకు రక్షణ కల్పిస్తూ చోరీకి చెక్ పెట్టేందుకు కేంద్రం 'ఎం?ఆధార్ యాప్' తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'ఎం ఆధార్' యాప్‌ను విడుదల చేసింది. ఈ యాప్‌తో ఆధార్ కార్డులోని డేటా పూర్తిగా సురక్షితంగా ఉంటుందని తెలిపింది. ఎవరైనా సరే తమ ఆధార్ బయోమెట్రిక్ లాక్(వేలిముద్రను) వినియోగించి అవసరమైనప్పుడు కార్డులోని డేటా సేవలను పొందే వీలు కల్పించింది. వినియోగదారుడు ప్రమేయం లేకుండా ఆధార్ వినియోగాన్ని నిలిపివేయడమే దీని ప్రధాన ఉద్దేశం. సెల్‌ఫోన్ ఎప్పుడు వినియోగదారుడి వెంటనే ఉంటుంది కాబట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు వినియోగించుకోవచ్చు.రేషన్ దుకాణం మొదలు బ్యాంకు ఖాతా, ఫోన్ సిమ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, నగదు బదిలీ, దుకాణం లైసెన్స్ ఇలా ఏది కావాలన్నా ఆధార్ వివరాలు తప్పనిసరి. ఆయా సందర్భాల్లో సమర్పించే నకళ్ల ద్వారా ఆధార్ సమాచారం గోప్యత ప్రశ్నార్థకం అవుతోందనే అనుమానాలు ఉన్నాయి. అయితే సమాచార చోరీకి అడ్డుకట్ట వేసేందుకు 'ఎం ఆధార్ యాప్' ఉపయోగపడనుంది. స్మార్ట్ ఫోనణ్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బయోమెట్రిక్ రూటర్ ద్వారా మనమే వివరాలను ఆన్‌లైన్‌లో అందించి ఎలాంటి సేవలైనా పొందవచ్చు. ఏదైనా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ యాప్‌లో ఎం ఆధార్‌ను ఎటాచ్ చేసుకుంటే జిరాక్స్ కాపీలతో పని ఉండదు. ఈ యాప్ ద్వారా ఏదైనా దరఖాస్తును నేరుగా చేసుకునే అవకాశం ఉంటుంది. నూతన విధానం అందుబాటులోకి రావడంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే వారికి మరింత సులువైంది.ఆధార్ అనుసంధానమైన ఫోన్ నంబర్‌తో ఎం ఆధార్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ సంఖ్య నమోదు చేసి యాక్టివేట్ చేసుకోవాలి. తర్వాత కేవైసీ వివరాలను నమోదు చేస్తే జనరల్ క్యూ ఆర్ కోడ్ వస్తుంది. దీని ద్వారా బమోమెట్రిక్ నమోదువుతుంది. యాప్‌లో బయోమెట్రిక్ లాక్ సౌకర్యం ఏర్పాటు చేసుకున్న తర్వాత అవసరమైనప్పుడు లాక్ ఓపెన్ చేసి ఆధార్ వివరాలతో ఆన్‌లైన్‌లో ఎలాంటి జిరాక్స్ పత్రాలు ఇవ్వకుండానే లావాదేవీలను నిర్వహించుకునే అవకాశం ఉంది. మిగిలిన సమయాల్లో బయోమెట్రిక్‌ను లాక్ చేయవచ్చు. దీని ద్వారా సైబర్ నేరగాళ్ల బారి నుంచి ఆధార్ వివరాలను కాపాడుకోవచ్చు. బయోమెట్రిక్ లాక్ చేయడం వల్ల ఆధార్ యాక్సెస్ ఉన్న పలు బహుళజాతి కంపెనీలు, సైబర్ నేరగాళ్లకు ఆధార్ డేటా కనిపించదు

## చింతపల్లిలో సీఆర్పీఎఫ్ అధికారుల పర్యటన

విశాఖపట్నం విశాఖ ఏజెన్సీ చింతపల్లిలో సిఆర్పి ఎఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రష్మీ శుక్ల , ఆ శాఖ ఐజీ మహేష్ చంద్ర లడ్డా పర్యటించారు.ఈ సందర్భంగా చింతపల్లి సి అర్ ఎఫ్ క్యాంప్ కార్యాలయంను సందర్శించారు. జులై 1 న మావోలు ఎ.ఒ.బి. బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలలో వారు పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మన్యంలో ఈ మధ్యకాలంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆ శాఖ సిఅర్పిఎఫ్ జవాను లతో అదికారుల తో సమీక్ష సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చిం చారు. మన్యంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై చర్చించి తీసుకోవ లసిన జాగ్రత్తలపై సూచనలు సల హాలు ఇచ్చారని సమచారం.

# రాజ్యసభ రేసులో ఎవరు...

విజయవాడ, జూన్ 30, (న్యూస్ పల్స్)మరో రెండు మాసాల్లో ఏపీలో రాజ్యసభ ఎంపిక పర్వం జరగనుంది. రెండు నుంచి మూడు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఇవన్నీ కూడా వైసీపీకే దక్కనున్నాయి. ఈ క్రమంలో వైసీపీలో కీలక నేత ఒకరు ఖచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అది కూడా పార్టీలో కీలకంగా ఉన్న నేతే కావడం గమనార్హం. ఇటీవల టీటీడీ బోర్డును ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో అప్పటి వరకు చైర్మన్గా ఉన్న వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ.. సీఎం జగన్‌కు చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి ఇప్పుడు ఖాళీ అయ్యారు. అయితే ఆయన పదవి పొడిగించే అవకాశాలు లేవు.నిజానికి బోర్డు చైర్మన్‌గా ఉన్నప్పటికీ..వైవీ సుబ్బారెడ్డి మనసంతా ప్రత్యక్ష రాజకీయాలపైనే ఉంది. రాజకీయంగా ఆయనే చాలా వరకు చక్రం తిప్పుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోను, గుంటూరు, ప్రకాశం జిల్లాలోనూ, ఇటీవల కాలంలో చిత్తూరు రాజకీయాల్లో వైవీ సుబ్బారెడ్డి పాత్ర వినిపిస్తోంది. కొన్ని రోజుల కిందట జరిగిన తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలో మంత్రి పెద్దిరెడ్డితో సమానంగా వైవీ చక్రం తిప్పారు. అభ్యర్థి తరఫున ప్రచారం చేయడంతోపాటు.. నిధులు కూడా సమీకరించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. అంటే.. ఒకరకంగా.. ఆయనకు కూడా టీటీడీ చైర్మన్‌గా ఉండడం బలవంతంగానే భావించారనే వాదన వినిపించింది.ఇక, ఈ క్రమంలోనే చైర్మన్‌గా ఆయన పదవి కోల్పోయినా.. ఎక్కడా బాధపడలేదు. మరోసారి బోర్డును పొడిగించండి.. అని కోరలేదు. దీనికి కారణం.. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తుండడమే. అయితే.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేవు. పైగా.. వైవీ సుబ్బారెడ్డి అవసరం ఇప్పుడు ఢిల్లీలో ఉందని.. ఎంపీలను నడిపించే బాధ్యత విషయంలో సాయిరెడ్డికన్నా..వైవీ సుబ్బారెడ్డి బెటర్ అని.. కొన్నాళ్లుగా వైసీపీలోని ఓ వర్గం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ మాటకు వస్తే సాయిరెడ్డి ఎంపీ కాకముందు ఢిల్లీలో వైసీపీ వ్యవహారాలు వైవీ సుబ్బారెడ్డి , మేకపాటి రాజమోహన్ రెడ్డే చక్కపెట్టేవారు.సాయిరెడ్డి కన్నా వ్యూహాలు వేయడంలోను.. చాపకింద నీరులా పని చేయడంలోనూ వైవీ సుబ్బారెడ్డి సరైనోడనే పేరు కూడా వచ్చింది. ఈ నేపథ్యంలో వైవీని రాజ్యసభకు పంపాలని వైసీపీలోని కొందరు బలమైన నేతలు ( ముఖ్యంగా కొందరు సలహాదారులు) ఆలోచిస్తున్నారని తెలుస్తోంది. దీనివల్ల కేంద్రంలో

ఒక వ్యూహాత్మక ధోరణితో అడుగులు వేసేందుకు కీలక నేత లభించినట్టు కావడంతోపాటు.. రాష్ట్రంలోనూ.. మంచి సంకేతాలు ఇచ్చినట్టు అవుతుందని వారు భావిస్తున్నారట. ఇక్కడ వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభ కావాలని పట్టుబట్టే నేతల అసలు ప్లాన్ వేరే.. అదే సాయిరెడ్డి హవాకు బ్రేకులు వేయడం.. అయితే వీరు ఈ విషయాన్ని జగన్‌కు చెప్పి ఒప్పించడంలో ఎంత వరకు సక్సెస్ అవుతారన్నది చూడాలి.

## ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ ఖాళీలు భర్తీకి ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటన పై రాష్ట్ర ఆర్డినెన్స్ జారీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి పాడేరు ఐ. టి.డి.ఏ పిఓ ద్వారా వినతిపత్రాన్ని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.లక్కు,కె.పృథ్వీ రాజు సర్పించారు. పాడేరు ఐ. టి.డి.ఏ కార్యాలయంలో పిఓ ఆర్.గోపాలకృష్ణ ను గిరిజన సంఘం ప్రతినిధులు బృందం కలిసి గిరిజనుల సమస్యలపై చర్చించడం జరిగింది. 2018 నుండి నేటి వరకు గిరిజన స్పెషల్ డి.ఏ.సి ద్వారా ఖాళీలు భర్తీ చేయకపోవడం తో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫలితంగా గిరిజన విద్య అభివృద్ధికి ఆటంకాగా మారింది. ఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం విద్య,ఉద్యోగ రిజర్వేషన్ ను సుప్రీంకోర్టు రద్దు చేసి ఏడాదైనా పునరుద్ధరణ చేయకపోవడం తో గిరిజన నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశం కోల్పోయారు. గిరిజన సలహా మండలి (టి.ఏ.సి) లో ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేసి ఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం రిజర్వేషన్ అమలు చేస్తాని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ వల్ల ఏజెన్సీ ప్రాంతాల గిరిజన నిరుద్యోగులకు ఆశించినంత ప్రయోజనం ఉండదని ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీలు భర్తీకి ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ముఖ్యమంత్రి మంత్రి గారిని కోరడం జరిగింది. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల భూ ఆక్రమణ ఎక్కువైందని, ఎల్.టి.ఆర్ కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేయాలని, ఎస్.డి.సి కార్యాలయం నుండి డిప్యుటేషన్ పై మైదాన ప్రాంతంలో వెళ్లిన 8 మంది డి.డి లను తిరిగి ఎస్.డి.సి ఆఫీస్ కు నియమించాలని పిఓ గారిని కోరడం జరిగింది. 1/70చట్టానికి వ్యతిరేకంగా ఉన్న ఎల్.టి.ఆర్ కేసులపై ఐ. టి.డి.ఏ రాష్ట్ర హై కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని, ఆంధ్ర-ఒడిశా సరిహద్దు సమస్యలపై కోరాపుట్ మరియు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ల ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసాం.సీలేరు జెన్కో లో స్థానిక గిరిజనులతోనే ఖాళీలు భర్తీ చేయాలని,2012 నుండి జెన్కో లో నియమించిన గిరిజనేతరులను తొలగించాలని కోరడం జరిగింది. సమస్యలు పరిష్కరిస్తామని పిఓ గారు హామీ ఇచ్చారని తెలిపారు.

## ఆ నాలుగు అక్షరాలు వదిలేశారా.

గుంటూరు, జూన్ 30, (న్యూస్ పల్స్)గన్ రాజకీయ వైఖరిలో బాగా మార్పు కనిపిస్తోంది. గతంలో ఆయన ఏదైనా విమర్శ చేయాలి అనుకుంటే చంద్రబాబు పేరుని గట్టిగా ప్రస్తావించేవారు. ఆయన గురించి ఏవో చెబుతూ విమర్శలు చేస్తూ మీడియా ఫోకస్ అటు అయ్యేలా చేసేవారు. ఇదంతా తొలి ఏడాదిలో జరిగిన పొరపాట్లు, తడబాట్లుగా జగన్ గుర్తించినట్లున్నారు. అందుకే ఆయన ఇపుడు చంద్రబాబు అన్న నాలుగు అక్షరాలను అసలు ఎక్కడా పలకడంలేదు. గత ప్రభుత్వంలో అలా అన్నారు, కానీ ఏమీ చేయలేకపోయారు అంటూ పొడి పొడి మాటలతొనే సరిపుచ్చుతున్నారు. మొత్తానికి జగన్ ఈ విషయంలో గట్టిగానే ఒక డెసిషన్ తీసుకున్నట్లుగానే ఉందని అంటున్నారు.జగన్ రెండవ ఏడాది పాలన పూర్తి చేసాక బాగా నిలదొక్కుకున్నారు. మొత్తానికి అధికార యంత్రాంగాన్ని పకడ్బందీగా నడిపించడంలోనూ ఆయన విజయం సాధించారు. ఆయన ప్రయారిటీలు చాలా ఉన్నాయి. జనాలకు ఏం చేస్తే ఓటు పడుతుందో కూడా తెలుసు. తాను ఏం చేయాలో కూడా పూర్తి అవగాహన ఉంది. అందువల్ల పదే పదే చంద్రబాబుని తలచుకుని అనవసరంగా జనాలకు గుర్తు చేయడం ఎందుకు అన్న ధోరణిలో జగన్ ఉన్నారని చెబుతున్నారు. ఆలా ఒక ముఖ్యమంత్రి నోట ప్రతిపక్ష నేత పేరు వస్తే ఫోకస్ కూడా అటు వైపే పోతుందని కూడా గ్రహించే జగన్ బాగా జాగ్రత్త పడుతున్నారు అంటున్నారు.చంద్రబాబును కానీ లోకేష్ ని కానీ కట్టడి చేయడానికి మంత్రులు సరిపోతారు అన్నదే జగన్ ఆలోచనగా ఉంది. తాను పూర్తిగా అధికారిక కార్యక్రమలకు పరిమితం కావాలనే ఆయన నిర్ణయించుకున్నారు. తాను నోరు విప్పకపోయినా టీడీపీని బదనాం చేసేందుకు వైసీపీ బ్యాచ్ ఎటూ రెడీగా ఉంచారు. కాగల కార్యం వారు నెరవేర్చడమే మంచిది అన్నదే జగన్ పాలసీగా ఉందిట. దీని మీద మరో రకమైన విశ్లేషణ కూడా వైసీపీలో వినిపిస్తోంది. అది ఆశ్చర్యకరంగానూ, ఆసక్తికరంగానూ ఉంది.రేపటి ఎన్నికల్లో తనకు తానే పోటీ అని జగన్ భావిస్తున్నారుట. 2024 ఎన్నికలకు టీడీపీ బీజేపీ, జనసేన కలసి వచ్చినా కూడా తమకు ఏ మాత్రం పోటీ కాదని జగన్ అంచనా వేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఈ మూడు పార్టీల మధ్య పైకి కనిపించకపోయినా ఇప్పటికే ఒక అనుబంధం ఉందని, జనాలకూ అది బాగాతెలుసు అని జగన్ తలపోస్తున్నారుట. ఇక ఈ మూడింటిలో పెద్ద పార్టీ టీడీపీయే తమకు పోటీ కానపుడు చంద్రబాబు జపం చేసి ఆయన్ని మీడియాలో లైవ్ లో ఉంచడం వేస్ట్ అన్నది కూడా జగన్ ఆలోచనట. అందుకే ఆయన చంద్రబాబు అన్న నాలుగు అక్షరాలను పూర్తిగా మరచిపోతున్నారని పార్టీలో చర్చ సాగుతోంది. జనాలకు మేలు చేస్తే తననే మళ్లీ మళ్లీ ఎన్నుకుంటారు, కాబట్టి ఆ క్రెడిబిలిటీని పెంచుకోవడం మీదనే జగన్ దృష్టి పూర్తిగా ఉందని అంటున్నారు. మొత్తానికి జగన్ నోట చంద్రబాబూ అన్న మాటను ఇప్పట్లో వినలేకపోవచ్చేమో.

## శ్రీవారికి రూ.కోటి విలువైన గో వ్యవసాయ ఆధారిత వంట పదార్థాలు విరాళం

తిరుమల,జూన్ 30తిరుమల శ్రీవారికి గో వ్యవసాయ ఆధారిత వంట పదార్థాలతో సంపూర్ణ నైవేద్యం సమర్పించేందుకు వీలుగా దాదాపు ఒక కోటి రూపాయలు విలువైన వంట దినుసులు బుధవారం విరాళంగా అందాయి. టిటిడి మాజీ బోర్డు సభ్యులు, మై హోమ్ గ్రూపు అధినేత శ్రీ జూపల్లి రామేశ్వరరావు ఈ మేరకు హైదరాబాద్‌లోని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆశ్రమం నుండి ఈ వంటపదార్థాలను పంపారు. టిటిడి మాజీ బోర్డు సభ్యులు శ్రీ శివకుమార్ ఈ వస్తువులను తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఆలయ అధికారులకు అందజేశారు. వీటిలో 6200 కిలోల బియ్యం, 1500 కిలోల దేశీ ఆవునెయ్యి, 600 కిలోల బెల్లం, 17 కిలోల బాదం, 315 కిలోల జీడిపప్పు, 21 కిలోల కిస్‌మిస్, 85 కిలోల ఆవాలు, 18 కిలోల మెంతులు, 20 కిలోల పసుపు, 25కిలోల ఇంగువ, 380 కిలోల పెసరపప్పు, 200 కిలోల శనగ పప్పు, 265 కిలోల మినుములు, 350 కిలోల చింతపండు, 50 కిలోల రాక్ సాల్ట్, 375 కిలోల నువ్వుల నూనె, 7 కిలోల నువ్వులు, 10 కిలోల శొంఠి ఉన్నాయి.

## సచివాలయ ఉద్యోగులపై దాడులు అరికట్టి రక్షణ కల్పించాలి

తుగ్గలి రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల పై జరుగుతున్న దాడులను అరికట్టి రక్షణ కల్పించాలని సచివాలయ ఉద్యోగులు ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక సచివాలయంలో దాడులు జారుతూనే ఉన్నాయని,నిన్నటి రోజున ప్రకాశం జిల్లా ఈతముక్కల సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ మీద మరియు కర్నూల్ జిల్లా మద్దికెర మండలం బసినేపల్లి వెల్ఫేర్ మీద దాడి మరియు సచివాలయం మూసివేతకి నిరసనగా గా ఎంపీడీఓ ఆఫీస్ మరియు తుగ్గలి,జొన్నగిరి పోలీస్ స్టేషన్లలో వినతి పత్రం అందజేసి రక్షణ కల్పించాలని సచివాలయ ఉద్యోగులు తెలియజేశారు.అంతే కాకుండా మరొకచోట ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మేము ఎంతటి పనినైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని,పథకాలు చేరవేయడంలో ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించే వెల్ఫేర్ సెక్రటరీల మీద దాడులు చేయడం సరికాదని సచివాలయ ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేశారు.పథకాల విషయంలో కొన్ని సాంకేతిక సమస్యలు వస్తూ ఉంటాయని,దానికి గల కారణాలు అడిగి తెలుసుకోవాలని,అక్కడితో సంతృప్తి చెందకపోతే వేరే సచివాలయంలో అడిగి తెలుసుకొని మాట్లాడాలి,అంతేకాని దాడులు చేయడం సరికాదని వారు పై అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరరాజు,పరిపాలనాధికారి పార్థ సారథి, సీనియర్ అసిస్టెంట్ జయప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం,సి.ఓ కృపాకర్,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు సోము సుందర్, రాము,సూర్యతేజ,పెద్దయ్య, అశోక్,హారిక,రవి, కమల్ తేజ మరియు తుగ్గలి సచివాలయం సిబ్బంది మరియు తుగ్గలి గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్న...సెల్ఫ్ గోల్



శ్రీకాకుళం, జూన్ 30, (న్యూస్ పల్స్)శ్రీకాకుళం జిల్లాకు చెందిన కింజరాపు అచ్చెన్నాయుడు ఈ మధ్యనే తిరుపతిలోని ఒక హాటల్ లో టీడీపీ లేదూ ఏమీ లేదు అన్నట్లుగా మాట్లాడారు. ఆ తరువాత ఆయన దూకుడు పెంచారు. అధినాయకత్వం మెప్పు పొందడానికి అన్నట్లుగా అచ్చెన్నాయుడు మాటలు యమ జోరు చేస్తున్నాయి. ఆరు నూరు అయినా వచ్చేది మా ప్రభుత్వమే. అపుడు ఇంతకు ఇంతా వైసీపీకి వడ్డీలు చెల్లిస్తామని, అసలు బాకీలు కూడా తీర్చేస్తామని అచ్చెన్నాయుడు గట్టిగానే గర్జిస్తున్నారు. ఆ మధ్యన అచ్చెన్నాయుడుని శ్రీకాకుళంలో పోలీసులు అరెస్ట్ చేసినపుడు ఆయన తాను హోం మంత్రిని అవుతాను అని కూడా శపథం చేశారు.టీడీపీ పోలీసుల మీదనే దృష్టి పెడుతోంది. నిజానికి ఏ పార్టీ అధికారంలో ఉంటే పోలీసులు అటు వైపునే ఉంటారు. ఒక ప్రభుత్వం తన అధికార దర్పం చూపించాలి అంటే పోలీసులను రంగంలోకి దింపితేనే అది సాధ్యపడుతుంది. టీడీపీ విషయానికి వస్తే వారు ఏలుబడిలో కూడా పోలీసులు ఇంతకు మించి సర్కార్ కి అనుకూలంగా పనిచేశారు అని వైసీపీ నేతలు విమర్శించేవారు. జగనే విశాఖ ఎయిర్ పోర్టులో తన మీద తానుగా హత్యాయత్నం చేసుకున్నారని నాటి డీజీపీ వ్యాఖ్యానించిన సంగతి కూడా ఈ సందర్భంగా చెప్పుకోవాలి. అలాంటిది ఇపుడు పోలీసులకు అచ్చెన్నాయుడు వంటి నేతలు హెచ్చరికలు పంపుతోంది.అచ్చెన్నాయుడుకు పోలీసు మంత్రిగా పనిచేయాలని ఉందని ఎపుడో చెప్పేశారు. మరి ఆయనకు ఆ పదవి దక్కాలి అంటే టీడీపీ తిరిగి పవర్ లోకి రావాలి. ఇపుడున్న పరిస్థితులలో టీడీపీకి మళ్ళీ పునరుజ్జీవనం ఉందా అంటే సందేహమే అంటున్నారు. పైగా ఎక్కడ చూసినా క్యాడర్ అసలు ఉలుకూ పలుకూ లేకుండా ఉంది. అచ్చెన్నాయుడు ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అయ్యాక తన సొంత జిల్లాలోనే పార్టీని గెలిపించుకోలేకపోయారు. మరో వైపు పేరుకే అచ్చెన్న ప్రెసిడెంట్, అసలు హవా అంతా లోకేష్ దే అని ఏకంగా మంత్రి అవంతి శ్రీనివాసరావు గాలి తీసేశారు. ఇపుడే ఇలా ఉంటే రేపు అధికారంలోకి వచ్చినా అచ్చెన్నాయుడుకు అంతటి కీలకమైన శాఖ ఇస్తారా. ఆయన ముచ్చట తీరేనా అన్నదే చర్చ.ఇంకో వైపు చూస్తే చంద్రబాబు తో అచ్చెన్నాయుడుకి గ్యాప్ వచ్చేసింది అంటున్నారు. తిరుపతి లో అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు తరువాత చంద్రబాబు ఆయన విషయంలో పెద్దగా పట్టనట్లుగా ఉంటున్నారు అని పార్టీ వర్గాల సమాచారం. అచ్చెన్న ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అయితే రాష్ట్రంలో ఎక్కడ ఏది జరిగినా కూడా పరామర్శకు లోకేష్ బాబు పై నుంచి దిగిపోతున్నారు. ఆఖరుకు పక్కనున్న విశాఖలో మత్తు డాక్టర్ కుటుంబాన్ని పరామర్శ చేసే చాన్స్ కూడా అచ్చెన్నాయుడుకు దక్కలేదు అన్న కామెంట్స్ కూడా పడుతున్నాయి. పార్టీలో ఇపుడున్న పొజిషన్ ఇలా ఉంటే ఎట్టా హోం మంత్రి అవుతావు అచ్చెన్నా, కలలు కంటున్నావా అంటోంది వైసీపీ. అచ్చెన్నకే కాదు, లోకేష్ చంద్రబాబు కలలు కూడా 2024లో అసలు నెరవేరవని వైసీపీ నేతలు ఘాటుగానే రిప్లై ఇస్తున్నారు. మొత్తానికి చూసుకుంటే అచ్చెన్నాయుడు హోం మంత్రి ఈ రెండింటికీ లింక్ కుదిరేనా. అన్నదే ఆయన అనుచరుల వేదన.

## అర్బన్ హెల్త్ సెంటర్ పనులు వెంటనే ప్రారంభించాలి

### సబ్ కలెక్టర్ బాపిరెడ్డి కి వినతి

నెల్లూరు నెల్లూరు జిల్లా,గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్తులను ఎట్టి పరిస్థితులలోనూ పరులపాలు కానివ్వమని, అర్బన్ హెల్త్ సెంటర్ పనులలో వెంటనే ప్రారంభించాలని గూడూరు పట్టణ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తూ సబ్ కలెక్టర్ బాపి రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఐక్యవేదిక నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్థులు కాపాడాలి, అర్బన్ హెల్త్ సెంటర్ పనులను వెంటనే ప్రారంభించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని పెద్ద మశీదు సమీపంలో ఉన్న ఫైలేరియా ఆసుపత్రి స్థానంలో ప్రభుత్వం వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. 69 లక్షల రూపాయల నిధులను కూడా ఆరు నెలల క్రితమే మంజూరు చేసినప్పటికీ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఆసుపత్రి ఏర్పాటుతో సుమారు 30వేల మంది ప్రజలకు ఉపయోగ పడుతుందన్నారు. కొంతమంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడమే విధిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఫైలేరియా ఆస్పత్రి స్థలాన్ని ప్రయివేటు వ్యక్తులకు కేటాయిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ బాపిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఫైలేరియా ఆసుపత్రి స్థలంలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఇతర సంస్థలకు కేటాయించమన్నారు. ఒకవేళ ఎవరైనా ఆక్రమణలకు పాల్పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం కూడా అర్బన్ హెల్త్ సెంటర్ పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో ఐక్యవేదిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లూరు యాదగిరి, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పరిమళ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరు బ్రహ్మయ్య, బీఎస్పీ సీనియర్ నాయకులు నాశిన భాస్కర్ గౌడ్, జిల్లా కార్యదర్శి మీజూరు సుబ్రమణ్యం, టీడీపీ యువత ఉపాధ్యక్షులు ఆర్ఎస్ కే. సద్దాం, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాకాని వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ కమిటీ నాయకులు షేక్. జమాలుల్లా, షేక్. చాన్ బాషా, సయ్యద్ జమీల్ అహ్మద్, ఎంఆర్ పీఎస్ నాయకులు పెంచలయ్య, శ్రీనివాసులు, సీపీఎం, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు ఏ. కేశవులు, పామంజి మణి, బీవీ. రమణయ్య, బుడతాటి చంద్రయ్య, అడపాల ప్రసాద్, ఎం. వెంకట్రావు, శ్రీనివాసాచారి, వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో పోలీసులు అప్రమత్తం

విశాఖపట్నంఆంధ్రా – ఒడిస్సా సరిహద్దుల్లో మావో యిస్టుల బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు.సరిహద్దు కూడలిలో విస్తృతంగా గాలింపు నిర్వహిస్తు న్నారు.తీగలమెట్టలో జరిగిన దాడిని ఖండిస్తూ జులై 1వ తేదీన ఏవోబీ జోన్వ్యాప్తంగా తలపెట్టనున్న బంద్ను విజయవంతం చేసేలా మావోయిస్టులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పోలీసులు చర్యలను ముమ్మరం చేశారు. మావోయిస్టులు ప్రతీకార దాడులకు పాల్పడే అవకాశం ఉండ టంతో సరిహద్దుల్లో భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు - చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ లక్ష్యం

### . చెన్నైలో చికిత్స పొందిన రోగుల అభిప్రాయాలు

నెల్లూరు నెల్లూరు జిల్లా ప్రజలకు చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని, చెన్నై హాస్పిటల్స్ లలో వైద్య సేవలు, సలహాలు పొందిన పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నెల్లూరు జిల్లా ప్రజలు చెన్నై వెళ్లాలంటే ,అక్కడ భాష రాక వారితో తమ సమస్యలు సరిగా చెప్పుకోలేక, ఇబ్బందులు పడుతున్న వారికి చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎంతో సహాయకారిగా ఉంటుందని, అటువంటి సంస్థపై నిందారోపణలు చేయడం సరికాదని పలువురు అంటున్నారు .ఇదివరకు రోగులు చెన్నైకు వెళ్లాలంటే చెన్నైకు వెళ్లి ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బందులు పడేవారని, ఇపుడు చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ను స్థాపించిన వారు చెన్నైలో 13 సంవత్సరాలపాటు పని చేసిన అనుభవంతో, గత 8 సంవత్సరాలుగా సెంటర్ ద్వారా చెన్నై మహా నగరంలోని అన్ని ఆసుపత్రులను విచారించి, అందులో మంచి హాస్పిటల్ ను సెలెక్ట్ చేసి, ఏ రోగానికి ఏ హాస్పిటల్ సరైన వైద్యం అందించగలదో విచారించి, వారి ఆర్థిక పరిస్థితిని బట్టి ఈ సెంటర్ ద్వారా అక్కడికి రోగులు వెళ్లక ముందే, వారి పరిస్థితి ముందుగానే అక్కడి వైద్యులకు తెలియజేసి, మెరుగైన వైదే సేవలు అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. అంతే కాకుండా కరోనా మొదటి వేవ్, 2వ వేవ్ కాలంలో షుమారు 200 మందిని చెన్నై లోని ప్రముఖ హాస్పిటల్ లో ఒకటైన డా" కామాక్షి మెమోరియల్ హాస్పిటల్ 3 బ్రాంచ్ లు కలిగి 500 పడకలు కలిగిన డా. కామాక్షి మెమోరియల్ ఆసుపత్రి లో కరోనా వచ్చిన వారిని పంపి, మెరుగైన సేవలు అందిచారని అక్కడకు వెళ్లిన వారిలో అధిక శాతం మంది సంతృప్తి చెందినట్లు తెలుస్తుందన్నారు. చెన్నై నగరంలోని సిమ్స్,పోర్టిన్, ప్రశాంత్,నోబెల్,మియట్,కావేరి మొదలగు హాస్పిటల్స్ కి వివిధ వైద్య సేవలపై వెళ్లి వచ్చిన వారిని మీడియా విచారించగా మంచి సేవలు అందించారని, అందుకు సహాయ సహకారాలు అందించిన చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సెంటర్ నిర్వాహకులు ఎస్ వి రమేష్ కు అత్యంత ఆప్తులుగా, ప్రాణ స్నేహితులుగా ఉంటూనే, వైద్య సేవలు అందించేందుకు తన వంతు సహకారం అందిస్తూ, సింహపురి ప్రజల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న విషయాన్ని మింగుడు పడక కొందరు ఆయనపై విమర్శనాత్మక ఆరోపణలు చేయడం సరి కాదేమోనని, అటువంటి వారు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నుంచి సలహాలు, వైద్య సేవలు పొందిన అలేఖ్య, శ్రీనివాస్ తదితరులు కోరుతున్నారు.

## రెండు వేర్వేరు వ్యాక్సిన్లతో మంచే జరుగుతుంది

న్యూఢిల్లీ, జూన్ 30, (న్యూస్ పల్స్) వ్యాక్సిన్ ఏదో ఒకటే వేసుకోవాలా? రెండు వేర్వేరు టీకాలు తీసుకోవచ్చా? అన్న దానిపై చాలా రోజులుగా అందరికీ అనుమానాలు ఉన్నాయి. కొన్ని చోట్ల ఫస్ట్ డోస్ కొవిషీల్డ్, రెండో డోసు కొవాగ్జిన్ తీసుకున్న ఘటనలు కూడా జరిగాయి. తాజాగా యూకేలోని ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనంలో రెండు వేర్వేరు టీకాలను తీసుకున్నా సమస్య లేదని తేలింది. పైగా కరోనాను ఎదుర్కొనే ఇమ్యూనిటీ మరింత పెరుగుతుందని సైంటిస్టులు గుర్తించారు. అయితే వారు స్టడీ చేసిన టీకాల్లో కొవాగ్జిన్ లేదు. యూకేలో ఫైజర్, కొవిషీల్డ్ (ఆస్ట్రాజెనెకా) వ్యాక్సిన్లలో ఒకటి మొదటి డోసు, మరొకటి రెండు డోసు తీసుకుంటే యాంటీబాడీల ఉత్పత్తి ఎలా ఉందన్న దానిపై అధ్యయనం చేశారు. దానికి సంబంధించిన ఫలితాలను లాన్సెట్ మెడికల్ జర్నల్ లో పబ్లిష్ చేశారు. ఫైజర్ లేదా కొవిషీల్డ్ మొదటి డోసు తీసుకుని, ఈ రెండింటిలో మరో వ్యాక్సిన్ ను రెండో డోసుగా తీసుకోవడం ద్వారా, రెండు డోసులు ఒకే వ్యాక్సిన్ తీసుకున్న దానితో పోలిస్తే మరిన్ని యాంటీబాడీలు జనరేట్ అవుతాయని ఆక్స్ ఫర్డ్ ప్రొఫెసర్, లీడ్ సైంటిస్ట్ మాథ్యు స్నేప్ తెలిపారు. యూకేలో కొంత మంది వలంటీర్లకు వేర్వేరు టీకాలు వేస్తామని ఆప్షన్ ఇచ్చామని, 830 స్వచ్ఛందంగా ముందుకు రాగా, వారిపై ఈ ట్రయల్ నిర్వహించినట్లు చెప్పారు. ఫైజర్ టీకానే రెండు డోసులు తీసుకున్న వారి కంటే ఒకటి కొవిషీల్డ్, మరొకటి ఫైజర్ డోసుకున్న వారిలో వైరస్ తో ఫైట్ చేసే టీ–సెల్స్ ప్రతిస్పందన తీరు చాలా మెరుగ్గా ఉందని తమ స్టడీలో గుర్తించామన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వ్యాక్సిన్ కొరత ఉన్న నేపథ్యంలో ఈ సమస్యను తీర్చేందుకు ఇలా మిక్స్ డోసుల విధానం ఉపయోగపడుతుందని ప్రొఫెసర్ స్నేప్ అన్నారు. ఫైజర్, ఆస్ట్రాజెనెకా టీకాల మాదిరిగానే మరికొన్ని వ్యాక్సిన్లను కలిపి వేయడంపైనా ట్రయల్స్ చేస్తామని తెలిపారు.కొవిషీల్డ్ (ఆస్ట్రాజెనికా) వ్యాక్సిన్ రెండు డోసుల మధ్య గ్యాప్ ను మరింత పెంచడం ద్వారా ఈ టీకా పని తీరు చాలా మెరుగుపడుతుందని ఆక్స్ ఫర్డ్ స్టడీలో తేలింది. మొదటి రెండు డోసులకు మధ్య గ్యాప్ ను ఇప్పటికే ఆరు వారాల నుంచి 12 వారాలకు పెంచవచ్చని గతంలో అధ్యయనాల్లో చెప్పిన సైంటిస్టులు తాజాగా ఈ గ్యాప్ ను 45 వారాల వరకూ పెంచితే మరింత బెటర్ ఇమ్యూనిటీ రెస్పాన్స్ వస్తుందని చెప్తున్నారు. దీని ద్వారా యాంటీబాడీలు ఎక్కువ ఉత్పత్తి అయ్యి, కరోనా వైరస్ ను ఎదుర్కొనే శక్తి టీ–సెల్స్ లో పెరుగుతుందని ప్రొఫెసర్ స్నేప్ వివరించారు. ఇక బూస్టర్ డోస్ కూడా తీసుకోవచ్చని, రెండో డోసు తీసుకున్నాక 6 నెలల తర్వాత మూడో డోసు కొవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకుంటే రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుందని స్పష్టం చేశారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు

విశాఖపట్నం సింహగిరి నాథుడు శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని సీఆర్పీఎఫ్ అడిషనల్ డీజీపీ రష్మీ శుక్లా, విశాఖ మాజీ పోలీస్ కమిషనర్ ప్రస్తుత సీఆర్పీఎఫ్ ఐజీ మహేశ్ చంద్ర లడ్డా, 198 వ బెటాలియన్ కమాండెంట్ కెకె చాంద్ దర్శించుకున్నారు. ఆలయ ఏఈఓ రాఘవ కుమార్ ఇతర అధికారులు వారికి స్వాగతం పలికి స్వామివారి ప్రసాదం అందించారు. వారికివేద పండితులు ఆశీర్వాదం అందించారు ఇటీవలే పరిశుభ్రం చేసిన నరసింహ అవతారాలు వాటి విశిష్టత ను అడిగి తెలుసుకున్నారు. స్థల పురాణం కళ్యాణ మండపం గురించి ఐపీఎస్ అధికారులకు వివరించారు. శిఖర దర్శనం చేసుకుని ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రశంసించారు వరాహ నరసింహ స్వామి ఒకే అవతారంలో దర్శన మివ్వడం అపురూపమని రష్మీ శుక్లా అభిప్రాయపడ్డారు.

# పెద్ద అల్లుడికి గౌరవం ఇస్తున్నారని.. చిన్నారుల హత్య

గుంటూరు, జూన్ 30, (న్యూస్ పల్స్)రేపల్లెలో కలకలం రేపిన ఇద్దరు చిన్నారుల హత్య కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అసూయతోనే వదిన కొడుకులను మరిది కిరాతకంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. పెద్దల్లుడికే అత్త, బావమరిది మర్యాద ఇస్తున్నారని కోపంతో రగిలిపోయిన చిన్నల్లుడు ఘాతుకానికి తెగబడ్డాడు. అభం శుభం తెలియని చిన్నారులను అత్యంత దారుణంగా చంపేశాడు. సైకోగా మారిన లండన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఈర్ష్యాద్వేషాలతో చిన్నారులను పొట్టనబెట్టుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..రేపల్లె 23 వార్డుకి చెందిన మోర్ల విజయలక్ష్మికి కొడుకు పళని కుమార్, ఇద్దరు కూతుళ్లు ఉమాదేవి, శారదా దేవి సంతానం. పెద్ద కూతురు ఉమాదేవిని చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామానికి చెందిన కొండేటి కోటేశ్వరరావుకిచ్చి వివాహం చేశారు. వారికి ఇద్దరు పిల్లలు పార్థివ్ సాహసవత్(10), రోహిత్ తశ్విన్(8). చిన్న కూతురు శారదా దేవికి కర్లపాలేనికి చెందిన కాటూరి శ్రీనివాసరావుతో వివాహమైంది. వారికి కుమారుడు సంజీవ్ శ్రీసౌర్య, కూతురు ధన్విక్ ఉన్నారు.పెద్దల్లుడు కోటేశ్వరరావు, ఉమాదేవి బెంగళూరులో నివాసముండేవారు. చిన్నల్లుడు శ్రీనివాసరావు వివాహానికి ముందు లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసేవాడు. వివాహానంతరం లండన్‌లో ఉద్యోగం మానేసి బెంగళూరుకు మకాం మార్చాడు. కొడుకు పళని కుమార్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇద్దరు కూతుళ్లు కుటుంబంతో సహా రేపల్లెలోని పుట్టింటికి వచ్చారు. సోదరుడు పళని కుమార్ కూడా సెలవులకి ఇండియాకి రావడంతో అతను వెళ్లే వరకూ అందరూ అక్కడే కలసి ఉండాలని నిర్ణయించుకున్నారు.అయితే బెంగళూరు నుంచి అత్తారింటికి వచ్చిన శ్రీనివాసరావు ఖాళీగా తిరుగుతుండేవాడు. చిన్నల్లుడి చేష్టలతో విసిగిపోయిన అత్త విజయలక్ష్మి, బావమరిది పళని కుమార్ అతన్ని దూరం పెట్టారు. పెద్దల్లుడు కోటేశ్వరరావుకి మర్యాద ఇస్తూ గౌరవంగా చూసుకునేవారు. దీంతో చిన్నల్లుడు శ్రీనివాసరావుకి తోడల్లుడిపై అసూయ పెరిగిపోయింది. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయాడు. అతని ఇద్దరు కొడుకులను అంతం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇంటి బయట ఆడుకుంటున్న పార్థివ్, రోహిత్‌లను ఇంట్లోకి తీసుకెళ్లి గడియపెట్టాడు.చిన్నారులపై కనీస కనికరం లేకుండా కర్రలతో కొట్టి కిరాతకంగా హతమార్చాడు. చిన్నారుల కేకలు విని అతని భార్య శారదా వచ్చి తలుపులు కొట్టడంతో కంగారుగా బయటికి వచ్చి అక్కడి నుంచి పరారయ్యాడు. ఇద్దరు అన్నలని నాన్న కర్రతో దారుణంగా కొట్టాడని భయంతో వణికిపోతూ సంజీవ్ తల్లి శారదకి చెప్పాడు. తన భర్తే అక్క కొడుకులను అమానుషంగా కొట్టి చంపేశాడని శారద వాపోయింది. తన కోసం వచ్చి మేనల్లుళ్ల ప్రాణాలు కోల్పోయారని పళని కుమార్ కన్నీటి పర్యంతమయ్యాడు. ఇద్దరు బిడ్డలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి.. కేసు విచారణ జరుపుతున్నారు.

# నగరంలో మంకీ మ్యాన్ ఆగడాలు

విజయవాడ, జూన్ 30, (న్యూస్ పల్స్)నగరంలో 'మంకీ మ్యాన్' హల్‌చల్ చేస్తున్నాడు. రాత్రయితే చాలు నల్ల ప్యాంట్, నల్ల షర్ట్, మంకీ క్యాప్ ధరించి ఇళ్లలో దూరి చాటుమాటున మహిళలను తడిమి చూస్తున్నాడు. ఏడాది కాలంగా ఇలాంటి ఆకతాయి పనులు చేస్తున్నా అతడిని పట్టుకోవడం పోలీసులకు సమస్యగా మారింది. అసలు ఎవరీ మంకీ మ్యాన్?.. మహిళలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నాడు?.. ఈ పనులు చేస్తున్నది ఒక్కడా.. ఇంకెవరైనా ఉన్నారా? అన్నది అంతు చిక్కడం లేదు.విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో చీకటి పడిందంటే ఓ వ్యక్తి ఇళ్ళలోకి దూరి, కిటికీ చాటున, బాత్‌రూంల మాటున నక్కి మహిళలను చూస్తుంటాడు. అతడు ఎక్కువగా ఒంటరి మహిళలనే టార్గెట్ చేస్తుంటాడు. మధ్య వయస్కులు, యువతులు బాత్రూమ్‌లో స్నానం చేస్తునప్పుడు, దుస్తులు మార్చుకుంటున్నప్పుడు దొంగచాటుగా చూస్తు పైశాచికానందం పొందుతున్నాడు. ఈ సైకో ఎక్కువగా విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప నగర్, అశోక్‌నగర్‌లో అతడి ఆగడాలు మితిమీరుతున్నాయి. దీనిపై బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు అతడిని ఆచూకీ కనిపెట్టలేకపోతున్నారు.అతడు ఆగడాలకు పాల్పడిన సమయంలో గుర్తించిన మహిళలు కేకలు వేస్తుండగా సైకో తప్పించుకుని పారిపోతున్నాడు. స్థానికులు పట్టుకోవాలని చూసినా అతడు చిక్కడం లేదు. ఎవరు పట్టుకున్నా తప్పించుకునేందుకు ముందస్తు జాగ్రత్తగా ఒంటికి ఆయిల్ రాసుకుంటున్నాడు. అతడి ఆగడాలతో విసిగిపోయిన విజయవాడ ప్రజలు తమకు రక్షణ కల్పించాలంటూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను కలిసి మొరపెట్టుకున్నాడు.అయితే పోలీసులు ఎంత నిఘా పెట్టినా ఆ సైకో చిక్కకపోవడం విజయవాడ పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇదంతా చేస్తోంది ఆకతాయిలా.. దొంగలా.. ఇంకెవరైనానా? అన్నది సస్పెన్స్‌గా మారింది. 'మంకీ మ్యాన్'గా వ్యవహరిస్తున్న అతడిని త్వరలోనే పట్టుకుంటామని విజయవాడ పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మన్సాస్ ట్రస్ట్ బైలా పై ఫైర్

విజయవాడ, జూన్ 30, (న్యూస్ పల్స్)తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వైఖరిపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాన్సాస్ ట్రస్ట్ మాజీ చైర్‌పర్సన్ సంచయిత గజపతిరాజుపై అశోక్ గజపతిరాజు చేసిన వ్యాఖ్యలపై వాసిరెడ్డి పద్మ ఫైరయ్యారు. మహిళల పట్ల అశోక్ గజపతిరాజు వివక్ష అనాగరికమన్నారు. మాన్సాస్ బైలా అంటే సతీ సహగమనం చేయాలా అని ప్రశ్నించారు. సంచయిత విషయంలో అశోక్ మాటలు ఇంకా రాచరిక వ్యవస్థను గుర్తు చేస్తున్నాయని విమర్శించారు.మాన్సాస్ ట్రస్ట్ మాజీ చైర్‌పర్సన్ సంచయిత గజపతిరాజు బుధవారం మహిళా కమిషన్‌ను ఆశ్రయించారు. విశాఖపట్నంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మను కలిసి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా తన నియామకంతో పాటు వారసత్వ అంశాన్ని కించపరిచే రీతిలో అశోక్ గజపతిరాజు వ్యాఖ్యలు చేశారని సంచయిత పేర్కొన్నారు.సంచయిత ఫిర్యాదుపై వాసిరెడ్డి పద్మ ఘాటుగా స్పందించారు.

# 150 కోట్లతో కృష్ణా కరకట్టపనులు

విజయవాడ, జూన్ 30, (న్యూస్ పల్స్)ఏపీకి మూడు రాజధానుల ఏర్పాటుతో అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని చెబుతున్న జగన్ సర్కార్.. రాజధాని అమరావతి ప్రాంతంలో కీలక పనులకు పచ్చజెండా ఊపింది. విజయవాడ నుంచి అమరావతి సచివాలయం, అసెంబ్లీకి వెళ్లే కృష్ణానది కరకట్ట విస్తరణకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రకాశం బ్యారేజీ సమీపంలోని కొండవీటి వరద ఎత్తిపోతల పథకం నుంచి రాయపూడి వరకూ ఉన్న కృష్ణా కరకట్ట రోడ్డు విస్తరణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బుధవారం శంకుస్థాపన చేశారు.అమరావతి సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ నిధులు రూ.150 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు. సుమారు 15.525 కి.మీ పొడవునా రోడ్డును రెండు వరుసల రహదారిగా నిర్మిస్తారు. రెండు వైపులా నడక దారులను సైతం నిర్మించనున్నారు. పది మీటర్ల వెడల్పుతో రహదారి విస్తరణ చేపడతారు. అలాగే కొండవీటి వాగు బ్రిడ్జి పునర్నిర్మాణం, వరద పర్యవేక్షణ కేంద్రాలను నిర్మించనున్నారు. కృష్ణా కరకట్ట రోడ్డును అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్డుతో పాటు విజయవాడ బైపాస్ రోడ్డుకు అనుసంధానిస్తారు.

# హోమ్ రెమెడీస్....




మహిళల నిప్పుల్స్(ఉరుగుజ్జు లేదా చనుమొనల)ల్లో దురద వివిధ కారణాల వల్ల సంభవిస్తుంది. గర్భాధారణలో దురద అనేది ఉరుగుజ్జులు సాధారణ కారణాలలో ఒకటి. కొన్ని అరుదైన సందర్భాల్లో, ఉరుగుజ్జులు దురద కూడా పేగెట్ యొక్క రొమ్ము వ్యాధికి సంకేతంగా ఉండవచ్చు. ఇదే జరిగితే, మీకు తక్షణ వైద్య సహాయం అవసరం. దురద సాధారణమని మీరు నిర్లక్ష్యం చేయకూడదు.నిప్పుల్స్ లో దురద కొన్ని చర్మ ఉత్పత్తులకు అలెర్జీలు లేదా దుస్తులలో సింథటిక్ ఫైబర్, లేదా సబ్బులు మరియు టాల్కమ్ పౌడర్లలోని పరిమళ ద్రవ్యాల వల్ల వచ్చే చికాకు మరియు దురద వల్ల కూడా వస్తుంది. దానితో ఏమి చేయాలో ఆలోచిస్తున్నారా? చింతించకండి. ఈ వ్యాసంలో నిప్పుల్స్ లో దురద తగ్గించుకోవడం కోసం ఇంటి నివారణలను పరిశీలిస్తాము.వెన్ననిప్పుల్స్ మీద దురద ఎదుర్కోవటానికి సులభమైన మార్గం వెన్నని ఉరుగుజ్జులపై నేరుగా పూయడం. వెన్నను అప్లై చేసిన తరువాత, మీ వేళ్ళతో తేలికపాటి వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. చల్లటి నీటితో ఒకసారి శుభ్రం చేసుకోండి. వెన్నలోని తేమ మీ రొమ్ముల దురదను బాగా నియంత్రిస్తుంది.పుల్లని త్రేన్పులను తొలగించడానికి పసుపును ఎలా ఉపయోగించాలిపుల్లని త్రేన్పులను తొలగించడానికి పసుపును ఎలా ఉపయోగించాలివిటమిన్ సిచర్మ కణజాలాలను సరిచేయడానికి విటమిన్ సి తీసుకోవడం మంచిది. మీరు దురద ఉరుగుజ్జులతో బాధపడుతుంటే, విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ చనుమొనలల్లో దురదను నియంత్రించవచ్చు. విటమిన్ సి అధికంగా ఉండే కూరగాయలు మరియు పండ్లలో నారింజ, కివీస్, బొప్పాయి మరియు టమోటాలు ఉన్నాయి.మీ ఇంట్లో చీమలు బెడదను భరించలేకున్నారా? ... ఇలా చేయండి ... పారిపోతాయి ...మీ ఇంట్లో చీమలు బెడదను భరించలేకున్నారా? ... ఇలా చేయండి ... పారిపోతాయి ...తేనెతేనె అనేక రోగాలకు ఉత్తమ గృహ నివారణగా పరిగణించబడుతుంది. తేనెలోని గొప్పదనం ఏమిటంటే ఇది చాలా ఇళ్లలో సాధారణంగా కనిపిస్తుంది. చనుమొనలకు తేనె రాయడం వల్ల అవి మృదువుగా తయారవుతాయి మరియు వాటి దురదను నియంత్రిస్తాయి. దురద యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకుని దురద చనుమొనలకు తేనె వేయండి. అవి చాలా తడిగా ఉంటే, రోజుకు నాలుగు సార్లు తేనె రాయండి.ఃఖ: రక్తపోటు తగ్గించుకోవాలా? ఆ రకమైన జీవనశైలిని గడపండి ...ఃఖ: రక్తపోటు తగ్గించుకోవాలా? ఆ రకమైన జీవనశైలిని గడపండి ...తులసి ఆకులు:తులసి ఆకులకు ఆయుర్వేదంలో అనేక వైద్యం లక్షణాలు ఉన్నాయని చెబుతారు. వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా అనేక చర్మ వ్యాధులకు చికిత్స చేయడానికి తులసి ఆకులు సహాయపడతాయి. దురద చనుమొనలకు తులసి ఆకులను రాయడానికి ఉత్తమ మార్గం దాని నుండి ఒక పేస్ట్ తయారు చేసి దురద ఉన్న ప్రదేశాలలో అప్లై చేసి కొద్దిసేపు వదిలివేయండి. అప్పుడు దానిని కడిగి, ఈ ప్రక్రియను ఒక వారం పాటు పునరావృతం చేయండి.కొబ్బరి నూనేసాధారణంగా ఆయిల్ మసాజ్ చనుమొనల దురద నుండి ఉపశమనం కలిగిస్తుంది. కొబ్బరి నూనెతో మసాజ్ చేసేటప్పుడు మీరు ఉత్తమ ఫలితాలను చూడవచ్చు. కొబ్బరి నూనె సమస్యకు చికిత్స చేస్తుంది మరియు దురద నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఉరుగుజ్జులు మరియు రొమ్ములను మసాజ్ చేయడానికి ఉపయోగించే వివిధ నూనెలలో, కొబ్బరి నూనె దాని యాంటీమైక్రోబయల్ మరియు తేమ లక్షణాలకు విస్తృతంగా సిఫార్సు చేయబడింది.కొబ్బరి నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. పాలిచ్చే మహిళలకు చనుమొన అసౌకర్యాన్ని ఎదుర్కోవటానికి కొబ్బరి నూనె అత్యంత ప్రాచుర్యం పొందిన నూనెలలో ఒకటి.కలబందకలబంద

జెల్ ను చనుమొనలపై రాయడం వల్ల దురద తగ్గుతుంది. కలబంద జెల్ ను ఉరుగుజ్జులపై నేరుగా రాయండి. తరువాత 10 నిమిషాలు వదిలి, మధ్యలో సున్నితంగా మసాజ్ చేయండి. 10 నిమిషాల తరువాత, తడిగా ఉన్న వస్త్రం సహాయంతో కలబంద జెల్ తొలగించండి. రోజూ కొన్ని రోజులు ఇలా చేయండి. ఉత్తమ ఫలితాల కోసం, మీరు చల్లటి కలబంద జెల్ ను ఉపయోగించవచ్చు. కలబంద జెల్ దాని స్వంత శీతలీకరణ లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ, దురద చనుమొనలకు ఇది చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది, ఎందుకంటే ఇది వాడకానికి 30 నిమిషాల ముందు శీతలీకరణ కింద ఉంచబడుతుంది.ఐస్దురద చనుమొనలకు ఐస్ ఉత్తమ శీఘ్ర పరిష్కారం. ఐస్ క్యూబ్ తీసుకొని పలుచని క్లాత్ లో కట్టుకోండి. చుట్టిన ఐస్ క్యూబ్‌ను చనుమొనకు వర్తించండి. ఇలా ఐస్ క్యూబ్స్ తో మర్ధన చేయడం ద్వారా తిమ్మిరి ప్రభావాన్ని తగ్గిస్తుంది, ఐస్ క్యూబ్స్ ఎప్పుడైనా చనుమొనల దురదను నియంత్రించగలవు. గర్భిణీ స్త్రీలు తమ రొమ్ములలో దురద కలిగి ఉంటే ఫీడింగ్స్ మధ్య ఐస్ క్యూబ్స్ వాడవచ్చు.


## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్.. మళ్లీ టాప్‌లోకి దూసుకెళ్లిన విలియమ్సన్

దుబాయ్: ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ మరోసారి టాప్‌లోకి దూసుకెళ్లాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో తన టీమ్‌కు అద్భుతమైన విజయాన్ని సాధించి పెట్టిన కేన్.. ఆసీస్ బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్‌ను వెనక్కి నెట్టి నంబర్ వన్‌గా నిలిచాడు. ఫైనల్ రెండు ఇన్నింగ్స్‌లో 49, 52 పరుగులు చేసిన విలియమ్సన్.. 900 పాయింట్లు దాటాడు. 901 పాయింట్లతో తొలి స్థానంలో ఉండగా.. స్మిత్ 891 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి నాలుగో స్థానంలోనే కొనసాగుతున్నాడు.ఇక ఆల్‌రౌండర్ల లిస్ట్‌లో గతవారం టాప్‌లో ఉన్న రవీంద్ర జడేజా.. తాజా ర్యాంకుల్లో రెండో స్థానానికి పడిపోయాడు. విండీస్ ప్లేయర్ జేసన్ హోల్డర్ మళ్లీ టాప్‌లోకి వెళ్లాడు. ఇక ఇండియాతో




ఫైనల్లో అద్భుతంగా రాణించిన కైల్ జేమీసన్ కెరీర్ బెస్ట్ 13వ ర్యాంక్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతడు 7 వికెట్లు తీశాడు. అటు బౌల్ట్ 2 స్థానాలు మెరుగుపరచుకొని 11వ స్థానానికి వెళ్లాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో విలియమ్సన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన రాస్ టేలర్ 14వ స్థానానికి ఎగబాకాడు.

# గోవా.. చైనా.. పుష్ప చాలా బ్యాలన్స్ ఉంది




అల్లు అర్జున్ మోస్ట్ వెయిటెడ్ మూవీ పుష్ప షూటింగ్ పునః ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వారం లోనే పుష్ప కొత్త షెడ్యూల్ కు వెళ్లబోతున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. జులై మొదటి వారంలో ప్రారంభం కాబోతున్న హైదరాబాద్ షెడ్యూల్ ను రెండు నుండి మూడు వారాల పాటు నిర్వహిస్తున్నారు. ఆ షెడ్యూల్ లో కీలకమైన సన్నివేశాలు మరియు పాట చిత్రీకరణ జరుపబోతున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తి అయ్యింది. హైదరాబాద్ తర్వాత గోవాలో వారం నుండి పది రోజుల పాటు చిత్రీకరణ జరుపబోతున్నారు. ఇక చివరగా రెండు వారాల షెడ్యూల్ కోసం వీలు అయితే చైనాకు లేదంటే థాయిలాండ్ కు వెళ్లాలని సుకుమార్ ప్లాన్ చేస్తున్నారు.పుష్ప యాక్షన్ సన్నివేశాలు కేజీఎఫ్ యాక్షన్ సన్నివేశాలను మించి ఉంటాయంటూ మేకర్స్ చాలా నమ్మకంగా చెబుతున్నారు. అంతటి ప్రతిష్టాత్మక యాక్షన్ సన్నివేశాలు సింపుల్ గా తీస్తే ఎలా అందుకే అద్భుత లొకేషన్స్ ఉండే విదేశాల్లో ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ విషయమై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. హైద రాబాద్.. గోవా.. చైనా షెడ్యూ ల్స్ తో సినిమా పూర్తి అవుత°ంది. యూనిట్ సభ్యులు చెబు తున్న ఈ షెడ్యూల్స్ ను చూస్తు ంటే ఇంకా చాలా బా ్యలన్స్ ఉన్నట్లుగా అనిపిస్త°ందని మీడియా వర్గాల వారు అం టున్నా రు.తా జా ఈ షూటింగ్ రీ షెడ్యూల్ ను బట్టి చూస్తుంటే ఆగస్టులో సినిమా విడుదల అవ్వడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుత°న్నాయి. ఆగస్టు లో విడుదల చేయాలనుకున్న పుష్ప సినిమా ను కరోనా సెకండ్ వేవ్ అడ్డుక°న్నట్లే అనిపిస్తుందని.. కొత్త విడుదల తేదీ రావాల్సిందేనమో అంటు న్నారు. పుష్ప రెండు పార్ట్ లుగా ప్రేక్షకుల ముందుకు రాబోత°ంది. మొదటిది ఈ ఏడాదిలో వస్తే రెండవ పుష్ప 2023 లో వచ్చే అవకాశాలు ఉన్నాయ°ంటున్నారు. మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయని ఆశిద్దాం.




# ఆ సస్పెన్స్ కి కారణమేంటో తెలీక బుర్రలు పీక్కుంటున్నారు!



ది క్యూరియస్ కేస్ ఆఫ్ 'లోనావాలా మిస్టరీ'.. ప్రస్తుతం వెబ్ లో ట్రెండింగ్ డిబేట్ ఇది. 'వై కట్టప్ప కిల్డ్ బాహుబలి'లాగా..! ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2 వీక్షించిన అభిమానులను వెంటాడుతున్న ఆసక్తికర ప్రశ్న ఇది. అసలు దర్శకనిర్మాతలు రాజ్ అండ్ డీకే లోనవాలా మిస్టరీని ఎందుకని ఓపెన్ చేయలేదు. దానిని అలానే సస్పెన్స్ లో ఎందుకని ఉంచారు? అంటూ సోషల్ మీడియాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.నిజానికి మనోజ్ భాజ్ పాయ్ (శ్రీకాంత్ తివారీ) కి తెలియకుండా ప్రియమణి (సుచీ) జాబ్ పేరుతో శరద్ కేల్కర్ (అరవింద్) తో కలిసి విదేశాలకు వెళుతుంది. అక్కడ ఏం జరిగింది? అన్నది మాత్రం రివీల్ కాలేదు. సీజన్ 2లో ఆ గుట్టు విప్పుతారని ఆశించిన వారంతా దీనిని సస్పెన్స్ గా ఉంచడానికి కారణమేంటో తెలీక బుర్రలు పీక్కుంటున్నారు! వీరిద్దరి మధ్య లోనావాలాలో ఏం జరిగిందో... సమాధానం కోసం నిరీక్షించినా ఆన్సర్ లేనేలేదు. రెండేళ్లకు పైగా ప్రేక్షకులు వేచి చూస్తే ఆ సస్పెన్స్ వీడనేలేదు. వాస్తవానికి.. సీజన్ 2 లో లోనావాలా మిస్టరీని మేకర్స్ ఓపెనప్ చేస్తారని ప్రేక్షకులు భావించారు. అయితే సృష్టికర్తలు రాజ్ నిడిమోరు – కృష్ణ డికె యాధృచ్ఛికంగానే దీనిని గమనించకుండా వదిలేశారు. దానివల్ల సిరీస్ అస్పష్టమైన ముగింపుతో కనిపించింది.సుచీ వ్యవహారంలో మేకర్స్ దేనినీ దాచలేదు.. కానీ ఏం జరుగుతుందో ఇండికేషన్ మాత్రం ఇచ్చారు. ఏదో జరిగింది. అది ఏంటో మీకు తెలుసు! అన్న సస్పెన్స్ ని లీడ్ చేశారు! ప్రేక్షకులే తమకు తాముగా కనుగొంటారని మేము నిర్ణయించుకున్నామని రాజ్ అండ్ డీకే తెలిపారు. మీ అందరికీ ఏదో జరుగుతోందని అర్థమవుతుంది. ఏమి జరిగిందనే దానిపై శ్రీకాంత్ తివారీ (మనోజ్ భాజ్ పాయ్)కు కూడా అనుమానం ఉంది. కానీ అతను తెలుసుకున్నప్పుడు మీరు కనుగొంటారు అని డికె అన్నారు. ఓవరాల్ గా లోనవాలా మిస్టరీ క్యూరియాసిటీని పెంచింది. పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది.అసలేమైందో ఆడది కాబట్టి తెలుసుకోవాలనుకుంటారు. అందుకే చెప్పలేదు గుట్టు విప్పలేదు.. ఏదో జరిగింది. అది ఏంటో మీకు తెలుసు! అన్నదే స్క్రీన్ ప్లే జిమ్మిక్ అన్నమాట . "ప్రదర్శన నడుస్తున్నంత కాలం ఇది ఎప్పటికీ సమాధానం ఇవ్వకూడదని నేను భావిస్తున్నాను. దానికి ఎందుకు సమాధానం చెప్పాలి? సుచి ఎందుకు తన సొంత మహిళ కాదు.. ఆమె సొంత జీవితం గోప్యతను కలిగి ఉండకూడదు?" అందుకే ఆ రహస్యం నిజంగా స్పష్టంగా చెప్పలేదు. ప్రేక్షకులు తమకు తామే ఆ రహస్యం కనుగొనాలనే వదిలేశామని అన్నారు.

# సోనూసూద్ ఫాలోవర్స్ 12 మిలియన్లు!

దేశంలో తొలిదశ కరోనా మహమ్మారి విజృంభించే సమయానికి సోనూసూద్ అందరు సినీ నటుల్లో ఒకరు. కానీ.. ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్ రియల్ హీరో. నేషనల్ ఐకాన్. తన సేవా దృక్పథంతో ప్రజల మనసుల్లో నిజమైన హీరోగా స్థానం సంపాదించారు.మొదటి వేవ్ లో ఎంతో మంది అభాగ్యులకు ఆపన్న హస్తం అందించిన సోనూ సూద్.. ఆ తర్వాత నుంచి చేతికి ఎముక లేదన్న చందంగా అడిగిన వారికల్లా సహాయం చేస్తూనే ఉన్నారు. సెకండ్ తారస్థాయికి చేరి మారణహోమం సృష్టిస్తున్న వేళ కూడా తాను ఉన్నానంటూ అండగా నిలిచారు.సుమారు నాలుగు వందల మందితో దేశవ్యాప్తంగా నెట్వర్క్ ఏర్పాటు చేసుకొని ఎక్కడి నుంచి సహాయం కావాలని పిలుపు అందినా.. వెంటనే వాలిపోయాడు. ఆసుపత్రుల్లో బెడ్లు ఆక్సిజన్ మందులు ఒక్కటేమిటీ.. ఎలాంటి సహాయం అడిగినా.. కాదనకుండా లేదనకుండా తన వంతుగా సహకారం అందిస్తూనే ఉన్నాడు.కేవలం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి సహాయం అర్థించిన వారికి సైతం అండగా నిలిచారు సోనూ. ఇప్పటికీ ఈ సహకారం అలా కొనసాగుతూనే ఉంది. దీంతో.. సోషల్ మీడియాలో సోనూ ఫాలోవర్ల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. ఏ బడా హీరోలకు లేనంత మంది ఫాలోవర్లు సోనూకు ఉన్నారు.ఇన్ స్టా గ్రామ్ లో ఆయనను అనుసరిస్తున్న వారి సంఖ్య అక్షరాలా 12 మిలియన్లు. ఈ ఘనత సాధించిన అతి తక్కువ మందిలో సోనూ ఒకడు. ఆయన సేవకు ఫిదా అయిపోయిన నెటిజన్లు.. సోనూ సైన్యంలో చేరిపోతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190